


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 13 | ఆగస్టు | 2025 | పేజీలు : 17


## భారీ వర్షాల పై అప్రమత్తంగా ఉండాలి



- రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి సెలవులు రద్దు
- ఆకస్మిక వరదలు సంభవించినప్పుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలి
- కంట్రోల్ రూమ్ లో 24/7 అధికారులు అందుబాటులో ఉండాలి
- లోతట్టు ప్రాంతాలలో మరింత అలర్ట్ గా ఉండాల్సిన అవసరం ఉంది
- విద్యుత్ పరంగా సమస్యలు తలెత్తకుండా చూడాలి
- తాగు నీరు, డ్రైనేజ స మస్యలు రావద్దు
- రెడ్ అలర్ట్ ఉన్న జిల్లా లకు స్పెషల్ అధికారుల నియామకం
- ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయండి : సీఎం రేవంత్ రెడ్డి

2 లో

# దంచి కొట్టిన వాన

- పొంగిపొర్లుతున్న భీముని పాదం
- గ్రేటర్ వరంగల్ పరిధిలో భారీ వర్షం
- ఇళ్ల ను ముంచెత్తిన వరద
- వృద్ధురాలు మృతి
- జలదిగ్భంధంలో లోతట్టు ప్రాంతాలు
- గోదారులైన రహదారులు, డ్రైనేజీలు
- కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు
- ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్ కమిషనర్, ఎమ్మెల్యేలు
- లక్ష్మీ బ్యారేజిలో పెరుగుతున్న వరద నీరు









**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 12, మేజర్ న్యూస్:** అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉమ్మడి జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచి కురు స్తున్న భారీ వర్షాల కారణాంగా గ్రేటర్ వరంగల్ అతలాకుతలం అయింది లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలోని లోతట్టు ప్రాంతాలు వర్షపు నీరు తో పొంగిపొర్లాయి. వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో డివైడర్లు మునిగిపోయాయి. అదేవిధంగా రైల్వే ట్రాక్ లు నీట మునిగాయి. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా మరికొన్ని రైళ్లు ఆలస్యంగా నడిచాయి. దీంతో ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడ్డారు. రైల్వే మిగతా 2లో..



## నాసిరకం బీటీ రోడ్డు పనులపై చర్యలేవి?

అడిగేందుకు జంకుతున్న అధికారులు

కాంట్రాక్టర్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

రోడ్డు నిర్మాణ పనులలో జరిగిన అవినీతి అక్రమాలపై లోకాయుక్తాలో ఫిర్యాదు చేస్తాం

బిఆర్ఎస్ మంథని నియోజకవర్గం పరిశీలకుడు: పుట్ట ముఖేష్

6 లో

భారీ వర్షాల నేపథ్యం లో ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

ఎమర్జెన్సీ ప్లాన్ లో భాగం గా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు

బల్దియా కమిషనర్ తో కలిసి వరంగల్ పరిధి లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్



వరంగల్ , ఆగస్టు 12, మేజర్ న్యూస్ సూర్య: భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యం లో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు జలమయమైన వరంగల్ నగరం లోని మిగతా 5లో..

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్



2 లో



5 లో

## అధికారులు రానున్న 72 గంటలు అప్రమత్తంగా ఉండండి

అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేయండి

లా అండ్ ఆర్డర్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలి

విద్యుత్, వైద్యారోగ్య, విపత్తు నిర్వహణ సహా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

ప్రాణ నష్టం వాటిల్లకుండా చూసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆదేశం

# దంచి కొట్టిన వాన

## భారీ వర్షాల పై అప్రమత్తంగా ఉండాలి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 12, మేజర్ న్యూస్: రాబో యే వర్షాల పై అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారంకమాండ్ కంట్రోల్ సెంటర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, డిజిపి జితేందర్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని, నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు. కంట్రోల్ రూమ్ లో 24/7 అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. లోత ట్టు ప్రాంతాల్లో మరింత అలర్ట్ గా ఉండాలని, రాబోయే వరా ల వల్ల ప్రాణ ,ఆస్తి , పశు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవా ల న్నారు. విద్యుత్ పరంగా సమస్యలు తలెత్తకుండా చూడాలని, తాగు నీటి, డ్రైనేజి సమస్య లు రావద్దని, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లా లకు స్పెషల్ అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు . ప్రచార మధ్యామాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఆకస్మిక వరదలు సంభవించినప్పుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవస రమైన హెలికాప్టర్స్ ఉండేలా చేసుకోవాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బం ది తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగం చుకునేం దుకు వీలుగా మొబైల్ ట్రాన్స్ ఫార్మ్ లు అందుబాటులో ఉండే లా జాగ్ర త్తలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసరసమయాల్లో ఫిర్యాదు చే సేందుకు చ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, స్కూల్స్ , కాలేజీలు, ఉద్యోగులకు సంబంధించి సంబంధిత అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాల సమ యంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సీఎం వీడియో కాన్ఫరెన్స్ సమావేశా నికి ఉమ్మడి జిల్లాల నుండి కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, కమిష నర్లు, పోలీస్ అధికారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్



హనుమకొండ సూర్యప్రతినిధి, ఆగస్టు 12, మేజర్ న్యూస్ సూర్య: నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడం తో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఇకపై ఎదైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకొని సంఘటన జరిగిన స్థలం నుండి రక్త మరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాధారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, రిజినల్ ఎఫ్.ఎస్.ఎల్ జాయింట్ డైరెక్టర్ నీరజ, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్పెక్టర్లు రాజ్యుమార్, శ్రీధర్, ఆర్.ఐలు శ్రీధర్, స్పర్జన్రాజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ఫింగర్ ప్రింట్ ఎస్.ఐ కిరణ్తో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

అధికారులు, సిబ్బంది నీటిని తొలిగించారు. వరంగల్ లోని శంభుని పేట, రంగశాయిపేట లో రోడ్ల పైకి భారీగా వరద నీరు చేరడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. వెంటనే మిల్స్ కాలనీ పోలీసులు అప్రమాత్తమ య్యారు. రోడ్ల పై నిలిచిన వాహనాలను క్రమబద్దీకరం చడంతో పాటు రోడ్ల పైకి నీరు రాకుండా జాగ్రత్తలు చేపట్టారు. లెనిన్ నగర్, కొండా పటేల్ కాలనీ తో పాటు పలు ప్రాంతాల్లో ఇళ్ల లోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడ్డారు. నిత్యావసర సరుకులు నీటి పాలయ్యాయి.

### నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు...

వరంగల్ నగరంలో రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురియడంతో నగరంలోని సాకరాశి కుంట, హనుమాన్ నగర్, ఎకశిలా నగర్ ప్రాంతంలోని పెద్ద కాలువ పొంగి పలు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఇండ్ల లోకి నీరు వచ్చి చేరడంతో పలువురి ఇళ్ల లో సామాగ్రి తడిసి పోయాయి. ఖిలా వరంగల్ మండలం మిల్స్ కాలనీ నాగమయ్య గుడి వద్ద ఉన్న ప్రాంతమంతా నీట మునిగింది. కోటలో నుంచి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న కుంటలోకి భారీగా వరద నీరు చేరడంతో వరంగల్ -ఖమ్మం జాతీయ రహదారి పై నుంచి ప్రవహించి నాగమయ్య గుడి వైపు ఉన్న కాలనీలోకి నీరు ప్రవహిస్తోంది. దీంతో ప్రధాన రహదారి పై ఉన్న పలు వాణిజ్య, వ్యాపార , ఇండ్ల సముదాయాలు నీట మునిగాయి. హనుమకొండ జిల్లా హంటర్ రోడ్డు ప్రాంతంలో సంతోషి మాత దేవాలయం వరకు బీటీ రోడ్డు మునిగి పోయింది. గోకుల్ నగర్, టీ జంక్షన్ , అంబేద్కర్ భవన్ తో పాటు పలు ప్రాంతాల్లో నాలాలు నిండి నీరు రోడ్లు పైకి చేరుకుంది. టీ జంక్షన్ కాలనీలో ఇళ్ల లోకి చేరిన వర్షపు నీరు చెరువులను తలపించేలా కనిపిస్తున్నాయి. దీంతో కాల నీ వాసులు బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నీట్ సమీపంలో ని ఎస్సిహెచ్ కాలనీ రోడ్డు వద్ద వరద నీటిలో అదుపు తప్పి ఓ వాహనదారుడు కింద పడ్డాడు.

### వృద్ధురాలి మృతి...

నగరంలోని కాశికుంట ప్రాంతంలో విషాదం చోటు చేసుకుంది. కురిసిన భారీ వర్షానికి కాశికుంట లోని ఓ ఇంట్లో కి నీరు చేరింది. ఈ క్రమంలో నిద్రిస్తున్న వృద్ధురాలు పసునూరి బుచ్చమ్మ (80) అక్కడికక్కడే మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా వరంగల్ లోని రామ్ లక్ష్మణ్ గార్డెన్స్ ప్రహరీ రాత్రి కురిసిన వర్షానికి కూలి పోయింది. ప్రహరీ కూలడంతో విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. దీంతో పెద్ద ప్రమాదమే తప్పిందని స్థానికులు తెలిపారు.



లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్, కమిషనర్,ఎమ్మెల్యే

లోతట్టు ప్రాంతాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య బల్లియా కమిషనర్ చావత్ బాజ్ పాయ్,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు సందర్శించారు. సమర్థవంతంగా చర్యలు చేపట్టుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.

### జాలు వారుతున్న భీముని పాదం....

భారీ వర్షాలకు భీముని పాదం జలపాతం జాలు వారుతుంది. సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం శివారులోని జలపాతం పొంగిపొర్లుతుంది. పర్యాటకులకు ఇబ్బం దులు కలగకుండా పోలీస్, ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుత వాతావరణం ప్రకృతి ప్రియులు ఆస్వాదించడానికి అనుకూలంగా ఉండడంతో పర్యాటకుల తాకిడి మరింతగా పెరిగే అవకాశం ఉంది.

### లక్ష్మీ బ్యారేజిలో పెరుగుతున్న వరద...

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజిలో మంగళవారం సాయంత్రం వరకు వరద ఉద్ధృతి పెరుగుతుంది. మంగళవారం సాయంత్రం 1,11, 785 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉందని నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు 18 వేల క్యూసెక్కులకు పైగా వరద ప్రవాహం పెరిగింది. కాగా ఎగువ ప్రాంతంలో వర్షాలు కురియడంతో వరద ఉద్ధృతి పెరుగుతుంది. అదేవిధంగా కాళేశ్వరం వద్ద గోదావరి నిలకడగా ఉంది. ఎగువ న వర్షాలు పడుతుండడంతో ప్రాణహిత నది పొంగి పొర్లుతూ 83,900 క్యూసెక్కుల నీరు పారుతుంది. పుష్కర ఘాట్ వద్ద 6.01 మీటర్ల ఎత్తులో లక్ష్మీ బ్యారేజి వైపు ప్రవాహం ఉంది. బ్యారేజికి వచ్చిన నీటిని 85 గేట్లు ఎత్తి అధికారులు దిగువ కు చ వదులుతున్నారు.

## ఘనంగా గ్రంథాలయ దినోత్సవం

కేయూ క్యాంపస్, ఆగస్ట్ 12, మేజర్ న్యూస్ సూర్య:గ్రంథాలయ పితామహుడు డా. ఎస్. ఆర్. రంగనాథన్ 133వ జయంతి సందర్భంగా మంగళ వారం సాయంత్రం కెయు కేంద్ర గ్రంథాలయం లో లైబ్రేరియన్స్ డే ఘనంగా జరిగింది. కెయు లైబ్రరీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్, తెలంగాణా గ్రంథాలయ సంస్థ వరంగల్ శాఖ, కెయు కేంద్ర గ్రంథాలయం, లైబ్రరీ సైన్స్ డిపార్టుమెంటు సంయుక్తంగా డా. ఏ నాగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాని కి యూనివర్సిటీ వి సి ప్రొ కె ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి, డా ఎస్ ఆర్ రంగనాథన్ చిత్ర పటానికి పూల మాల వేసి కారమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ సేవలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ రంగంలో విశేషమైన ఉపాధి ఉద్యోగ అవకాశాలున్నాయని అన్నారు. కేంద్ర గ్రంథాలయంలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రంథాలయ మెంబెర్






ఇంచార్జి గ్రంథాలయ విభాగాధిపతి డా. రాధిక రాణి. రిలవెన్స్ ఆఫ్ రంగనాథన్ ఇన్ ది ఏజ్ ఆఫ్ ఏ ఐ అంశంపై గ్రంథాలయ విశ్రాంతాచార్యులు కె. రమణయ్య రోల్ ఆఫ్ లైబ్రేరియన్స్ ఇన్ ది డిజిటల్ ఎరా అంశాలపై కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఐసి కోర్స్ మొదటి ర్యాంక్ విద్యార్థిని నందిగామ భాగ్య లక్ష్మి కి బంగారు పతకం, జ్ఞాపిక ప్రదానం చేశారు. హనమకొండ జూనియర్ కాలేజ్ లైబ్రేరియన్ డా. జి . రాజేశ్వర్ కుమార్ ని ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు తో సన్మానం చేశారు. ఎం. ఎస్సీ. బయో టెక్నాలజీ విద్యార్థిని పంతంగి హరిప్రియ కు ఉత్తమ చదువరి అవార్డు ను ప్రదానం చేశారు. ఎం ల్ ఐ ఎస్సీ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు వేదాంతం కృష్ణమా చార్య, డి. సత్యనారాయణ, ఎం. మనోహర్ రావు డా రంగమథన్ సేవలను కొనియాడారు. పి. ఇజాక్ ప్రభాకర్, టి. జవహర్, ఎం కోటేశ్వర రావు, డా కె ఇంద్రసేన రెడ్డి ఎం. కోటేశ్వర రావు, నిరంజన్ పాల్గొన్నారు. గ్రంథాలయ సిబ్బంది, కోర్సు విద్యార్థులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక ర్యాలీ



గోవిందరావుపేట, ఆగస్టు 12 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పస్రా గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మార్క సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం తిరంగా ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిధులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి, మన సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల యొక్క ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని, ఇది గొప్ప సుసంపన్నమైన, బలమైన ఆత్మ నిర్భర్ భారత్ కు నిదర్శనం అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం తర్వాత దేశ వ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకాన్ని చేతబూని దేశభక్తి కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారు. ప్రజలంతా చిన్న పెద్ద ధనిక, పేద అనే తేడా లేకుండా జాతీయ పతాకాన్ని (హర్ ఘర్ తిరంగా) కాలనీలలో పల్లే, పట్టణాల్లో ప్రతి ఇంటి పైన కట్టుకోవాలని, తద్వారా జాతీయవాద భావాన్ని కలిగి ఉండాలని, ఇటువంటి కార్యక్రమాలు మనలో ఐక్యతను కలిగి ఉండటానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ భావన మన దేశ సమగ్రత, సమైక్యతను కాపాడుకోవడానికి ప్రతీకగా ఆకాంక్షతో కలిగి ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల క్రిష్నాకర్ రావు, జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు చందా జ్యోతి, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మేరుగు సత్యనారాయణ, కర్ర సాంబశివరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పసుల బాబురావు, వంగాల సోమిరెడ్డి, మంజ్యా నాయక్, పూజారి శ్రీనివాస్, ఆకుల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.





## సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అధికారులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12,మేజర్ న్యూస్ (సూర్య): కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్,హాజరయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై దిశానిర్దేశం. చేస్తున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు తొర్రూరు, మహబూబాబాద్ గణేష్, కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారినీ విజయ నిర్మల, డిపిఓ హరిప్రసాద్, ఈఈ పీఆర్ విద్యాసాగర్, ఈఈ ఆర్ అండ్ బి భీమ్లా నాయక్, ఈఈ ఐబీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని జిల్లా విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# సర్వాయి హత్య కేసును చేధించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్ కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్

కన్నాయిగూడెం ఆగస్టు 12(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం సర్వాయి గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. ఏటూరు నాగారం సీఐ శ్రీనివాస్ మరియు కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మూడు రోజుల క్రితం కన్నాయిగూడెం మండలం సర్వాయి గ్రామంలో జరిగిన మడి రాజ బాబు (40 సంవత్సరాలు) హత్య కేసులోని నిందితుడైన కొరం రంజిత్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పూర్తి విచారణ జరిపిన పోలీసులు, సాక్ష్యాలను సేకరించి, నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. నిందితుడి బావ దగ్గర ఇంటి నిర్మాణ పనులు చేసి తనకు రావాల్సిన కూలీ పైసలు అడిగగా పని చేసిన మిగతా కూలీ వారికి డబ్బులు ఇచ్చి మృతుడు రాజ బాబుకి ఇవ్వడానికి నిరాకరించగా అట్టి కూలీ పని డబ్బుల గురించి నిందితుడి బావని గట్టిగా నిలదీయగా అట్టి విషయాన్ని మనసులో పెట్టుకుని తన బావని డబ్బులు అడుగుతావా అని కోడిని కోసే కత్తి తో రాజ బాబు



ప్రక్కటెముకల భాగంలో పొడవగా తీవ్ర రక్త స్రావమై మృతి చెందాడు. అనంతరం నిందితుడు పారిపోగా ఏటూరునాగారం సీ ఐ అనుముల శ్రీనివాస్ , కన్నాయిగూడెం ఎస్సై ఇనిగాల వెంకటేశ్, మరియు సిబ్బంది నిన్న సాయంత్రం నిందితుడినీ పట్టుకుని పూర్తి విచారణ జరిపి అనంతరం నిందితుడు కొరం రంజిత్ ని రిమాండ్ తరలించారు.ఈ కార్యక్రమంలో సివిల్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.


# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందించాలి

### బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

తాడ్వాయి ఆగస్టు 12మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని మేడారం గ్రామంలో ఉన్న కరెంటు సబ్ స్టేషన్ రైతులతో కలిసి సందర్శించి కరెంటు సమస్యల మీద అక్కడి అధికారులతో ఆమె మాట్లాడారు. మేడారం చుట్టుపక్కల గ్రామాలకు త్రి ఫేస్ కరెంటు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, గత కొన్ని రోజుల నుండి కరెంటు సక్రమంగా రావడం లేదని, అరకోరగా వర్షాలు పడుతున్నాయని పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన చెందుతున్నారని, రాత్రి సమయాల్లో కరెంటు ఇవ్వడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులతో మాట్లాడిన కూడా మాపైన ఉన్న అధికారులు చెప్తున్న ప్రకారం కరెంటు ఇస్తున్నామని సబ్ స్టేషన్ లో ఉన్న అధికారులు తెలిపారని ఆమె పేర్కొన్నారు .కాంగ్రెస్ అంటేనే కష్టాలు. కష్టాలు అంటేనే కాంగ్రెస్ అని ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో కాలిపోయే మోటర్లు పేలు పోయే ట్రాన్స్ఫార్మర్లు తప్ప 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని ఆమె పేర్కొన్నారు.పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల విద్యుత్ ఇచ్చి రైతులను రారాజు చేస్తే, 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో 10 గంటలలోపే రైతులకు కరెంటు ఇచ్చి రైతులను ఇబ్బంది చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని ఆమె అన్నారు . మూడు నెలలు గడుస్తున్నా కూడా సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి రోజులు గడుస్తున్న కూడా ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఆమె విమర్శించారు. ఎద్దేడిసిన వ్యవసాయం రైతేడ్చిన రాజ్యం తో ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవని ఆమె అన్నారు.మూడు సంవత్సరాలు గడిస్తే మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మళ్లీ రైతు రారాజు అవుతాడని ఆమె అన్నారు.రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోతే రైతులతో కలిసి ములుగు జిల్లాలలో ఉన్న మంత్రి ధనసరి అనసూయ క్యాంపు ఆఫీస్ ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో



చేస్తామని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య,జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, దుర్గం రమణయ్య,కోట సురేష్ గౌడ్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## శానిటేషన్ ఫాగింగ్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ రాజేశ్వరరావు

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 12, మేజర్ న్యూస్(సూర్య): మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు మైబాద్ పరిధిలోని 36 వార్డులలో నిర్వహిస్తున్న శానిటేషన్ మరియు డెంగ్యూ కేసుల ఇంటి వద్ద ఫాగింగ్ నిర్వహిస్తున్నామని అలాగే మురికిగుంటలు ఉన్నచోట ఆయిల్ బాల్స్ వహిస్తున్నామని తెలిపినారు అలాగే తడి పొడి చెత్తను సేకరించి డంపింగ్ యాడ్స్కు పంపిస్తున్నామని తెలిపినారు అలాగే సిటీని క్లీన్ గా మార్చడానికి తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపినారు అలాగే డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ డెంగ్యూ పాజిటివ్ కేసుల ఇంటివద్ద స్ప్రే చేస్తున్నామని అలాగే మీ సహాయ సహకారాలు కావాలని మీకు తిమోపాస్ కానివ్వండి ఫాగింగ్ మిషన్ కానీయండి ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని ఇటు మునిసిపల్ అటు ఆరోగ్యశాఖ కోపరేషన్ కోఆర్డినేషన్తో ఈ సీజనల్ వ్యాధులను అరికడదామని తెలిపినారు అలాగే ప్రజలు కూడా ఇండ్ల వద్ద పరిసరాల పరిశుభ్రత మురికి కాలువల శుభ్రతను పాటించాలని ఈ సీజన్లో వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధుల నుండి రక్షించుకోవాలని మా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్ హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి డి ఈ ఉపేందర్ సీనియర్ అసిస్టెంట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఇకపై మూడు పని దినాలలో

# డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్

### అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 12 (మేజర్ న్యూస్): జనన ధ్రువీకరణ పత్రం పొందేందుకు తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకున్న మూడు రోజులలోనే సర్టిఫికెట్ అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి మహిళా పిల్లల, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నాలుగు ప్రాజెక్ట్ సిడిపిఓలు, ఎమ్మార్వోలు, ఎంపీలు సూపర్వైజర్లు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పోషణ అభియాన్ సిబ్బందితో జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో భాగంగా అంగన్వాడి టీచర్లు చేయవలసిన ఈ కేవైసీ, ఎఫ్ఆర్ఎస్ పై సమావేశం ఏర్పాటు చేయగా సిడిపిఓలు, సూపర్వైజర్లు ఈ కేవైసీ ఎఫ్ఆర్ఎస్ పై ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ కి దృష్టికి తీసుకుని రావడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఈ కేవైసీ ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలపై





రీమార్క్స్ కోరడం జరిగింది. ప్రతి సూపర్వైజర్ లబ్ధిదారులను వెంటబెట్టుకొని ఆధార్ కేంద్రానికి తీసుకొని వెళ్లి ఆధార్ అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భాగంగా ఎమ్మార్వోలకు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నా అంగన్వాడి లబ్ధిదారులకు వెంటనే మూడు పని దినములలో సర్టిఫికెట్ జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిడ్డ పుట్టినప్పటి నుండి సంవత్సరంలోపు పిల్లలకు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ కొరకు ఎంపీఓలను సంవత్సరం తర్వాత అయితే ఎమ్మార్వోలను ఆశ్రయించా లని సూచించారు. ఈ కేవైసీ ప్రక్రియ స్టేటస్ రోజువారిగా ఎన్ని దరఖాస్తులు క్లియర్ అయ్యాయో, ఎన్ని పెండింగ్లో ఉన్నాయో అనే రిపోర్టు రోజువారిగా సమర్పించాలని ఆదేశించారు. ఈ కేవైసీ ప్రక్రియ త్వరగా ముగించి అంగన్వాడి లబ్ధిదారులకు అందాల్సిన ఐసిడియస్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సిడిపిఓలకు, సూపర్వైజర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 9 మండలాల ఎంపీవోలు, ఎమ్మార్వోలు, సిడిపిఓ ఏటూరునాగారం ప్రేమలత, సిడిపిఓ ములుగు శిరీష, సూపర్వైజర్లు, ఈడీఎం దేవేందర్, ఆధార్ కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరూ స్థానికం గా ఉండాలి

**పోలీస్,రెవెన్యూ, సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి**

**ప్రాణ ,ఆస్తి, పశు సంపద, ఇతర ఎలాంటి విపత్తులను జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**-ఎన్డిఆర్ఎఫ్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఇన్చార్జికలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12మేజర్ న్యూస్ (సూర్య):రానున్న (72) గంటల్లో వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలని ఇన్చార్జికలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులకు సూచించారు.వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .అనిల్ కుమార్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలను అన్ని శాఖల అధికారులు పాటించాలన్నారు.

గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులు నిర్వర్తించాలన్నారు.ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు.కల్వర్టుల వద్ద, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాస్థాయి అధికారి నుండి గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ వరకు ప్రధాన కార్య స్థానాన్ని వదిలి వెళ్ళకూడదు అని, వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని,విద్యుత్ స్తంభాలు వద్ద తగిన జాగ్రత్త లు తీసుకోవాలని, విద్యుత్ పోలీస్ సంబంధిత సిబ్బంది వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.శితిలావస్థ లో ఉన్న భవనాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని,పునరావాస కేంద్రాల ఏర్పాటు కు సిద్ధంగా ఉండాలని,ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ, అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని,ప్రమాద స్థాయిలో ప్రవహించే చెరువులు కుంటల పరిధిలోకి ఎవరు వెళ్లకుండా చూడాలని,వర్షాల సీజనల్ వ్యాధులు విష జ్వరాలు, (వైరల్ ఫీవర్) లాంటి వ్యాధుల ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరూ ప్రధాన కార్య స్థానం మెయింటైన్ చేస్తే ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కోవచ్చని, తప్పకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని, అన్ని విభాగాల తో పాటు రైల్వే శాఖ అధికారులు సమన్వయం తీసుకోవాలని, గత ఏడాది అనుభవాలను దృశ్య అధికారులు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు, ముందస్తుగా అదనపు సిబ్బందిని నియమిస్తూ, లైఫ్ జాకెట్లు, ఇతర సామాగ్రిని సమకూర్చుకోవాలని, వాతావరణ శాఖ మార్పుల పై అనవసరంగా తప్పుడు వార్త కథనాలను ప్రచురించకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

# భారీ వర్షాల నేపథ్యం లో ప్రజలు అప్రమత్తం గా ఉండాలి



మొదటి పేజీ తరువాయి..

పలు ప్రాంతాలలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా చర్యలు చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధి లోని నాలుగు మండలాలలైనా వరంగల్ ,సంగెం, ఖిలా వరంగల్ ,వర్ధన్నపేట లలో అత్యధిక వర్షపాతం నమోదు కావడం జరిగిందని, అత్యధికంగా సంగెం మండలంలో 24 సెంటీమీటర్ల వర్షపాతం, ఖిలా వరంగల్ మండలం లో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని తెలిపారు. జలమయమైన లోతట్టు ప్రాంతాలైన సాయి గణేష్ కాలనీ, గాంధీ నగర్,డి కే నగర్,లెనిన్ నగర్, అగర్తల చెరువు ప్రాంతం, మైసయ్య నగర్, గిరి ప్రసాద్ కాలనీ, పద్మ నగర్, శాకారాశికుంట తదితర ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శించడం జరిగిందని వర్షపు నీరు బయటకు వెళ్లే స్ట్రాం వాటర్ డ్రైన్ లు ఇరుకుగా ఉండడం వల్ల నీటి ప్రవాహం లో ఇబ్బందుకు ఏర్పడు తున్నాయని పేర్కొన్నారు. ఖిలావరంగల్ నుండి వరంగల్ వరకు జీ డబ్ల్యూ ఎం సి తరపున అట్టి నాలా ను విస్తరించడానికి పనులు కొనసాగుతున్నాయని, లోతట్టు ప్రాంతాలలో ఎమర్జెన్సీ ప్లాన్ కింద చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం రాత్రి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజల కోసం ఆహారంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితులు నేపథ్యంలో పిల్లలను పాఠశాలకు పంపించవద్దని ముఖ్యంగా భారీ వర్షాలు కురిసే క్రమంలో ప్రాణహాని ఉంటుందని తెలిపారు. పిల్లలను చేపల వేటకు వెళ్లకుండా తల్లిదండ్రులు నియంత్రించాలని, విద్యుత్ సంబంధ వస్తువులను తాగకుండా ఉండాలని వర్షాలు కురిసే క్రమంలో ఎర్తింగ్ వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భారీగా నీరు నిలిచి ఉండే లోతట్టు ప్రాంతాలకు విద్యుత్తు నిలిపివేయడం జరిగిందని, ఒకరోజు పునరావాస కేంద్రాలలో ఆవాసం పొందడం వల్ల కలిగే నష్టం ఏమీ లేదని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వారు అందజేసిన సాటిలైట్ ఇమేజ్ లో మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని సమాచారం అందిందని



ప్రజలు అప్రమత్తం గా ఉండాలని కలెక్టర్ అన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యూ ఎం సి తరపున డి ఆర్ ఎఫ్ బృందాలు అప్రమత్తం గా ఉన్నాయని ప్రతి వార్డులో జవాన్ తో పాటు ప్రత్యేక మాన్ సూన్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అంతే కాకుండా ఇంజనీరింగ్ బృందాలు కూడా క్షేత్ర స్థాయి లో సంసిద్ధం గా ఉన్నారని తెలిపారు. వర్షపు నీటిని వేగవంతంగా బయటకు పంపించడానికి కచ్చా కాలువల ద్వారా నీటిని పంపించడం జరుగుతుందని,శాశ్వత పరిష్కారం కోసం నాలా ను విస్తరించడం తో పాటు డ్రైన్ ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సమీప ప్రాంతాల్లో ఉన్న పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని ,ప్రస్తుతం 6 పునరావాస కేంద్రాలు ఎస్ ఆర్ నగర్ లో శుభం గార్డెన్,గాంధీ నగర్, మైసయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో,డి కే నగర్ లో బీరన్నకుంట హై స్కూల్ ,గిరి ప్రసాద్ నగర్ లోని కమ్యూనిటీ హాల్,ఏం ఎన్ నగర్ లోని మార్వాడీ హాల్ లో లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం ఆయా కేంద్రాలలో ప్రజలు ఆవాసం పొందుతున్నారని పేర్కొన్నారు. ఉదయం సుమారు 1300 మందికి అల్పాహారం అందజేయడం జరిగిందని, లంచ్ తో పాటు డిన్నర్ కూడా అందజేస్తామని ప్రజల అవసరాల కోసం వరంగల్,హన్మకొండ కలెక్టరేట్ లతో



పాటు బల్దియా ప్రధాన కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర 18004251980, మొబైల్ నంబర్: 9701999676 అందుబాటు లోకి తెచ్చామని ప్రజలు ఈ నంబర్ లలో సంప్రదించాలని పేర్కొన్నారు. జీ డబ్ల్యు ఎం సి తరపున 2 డిఆర్ఎఫ్ బృందాలు 24స7 మూడు షిఫ్టులలో పనిచేస్తున్నాయని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, మారుపల్ల రవి, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి,డి ఏంహెచ్ ఓ సాంబశివరావు ఎన్పిడిసిల్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి, ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శ్రీధర్ రెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు డిఎఫ్ ఓశంకర్ లింగం, తహసీల్దార్ లు మహమ్మద్ ఇక్బాల్ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో రెడ్ అలర్ట్

## అత్యవసర పరిస్థితుల్లోనే ప్రజలు బయటకు రావాలి

## ఉద్యోగులు సెలవులు రద్దు చేసుకొని విధుల్లో ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె

## అన్ని శాఖల అధికారులతో సమీక్ష

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 12 మేజర్ న్యూస్: జిల్లాలో రెడ్ అలెర్ట్ ఉందని భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు అన్నారు. మంగళవారం ఐడిఓసికార్యాలయంలో రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సమాచారంపై అత్యవసరంగా పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, అగ్నిమాపక, పంచాయతి రాజ్, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖల అఅధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సేవల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అత్యవసర సేవలకు కార్యదర్శి స్థాయి నుండి జిల్లా అధికారులు వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూము నంబర్ 9030632608 కు కానీ పోలీస్ కంట్రోల్ రూము నంబర్ 100కు కాల్ చేయాలని సూచించారు. పశువులను ఆరుబయట మేతకు వదలకుండా ఇంటి పట్టునే వరద చేరని ప్రాంతాల్లో సురక్షితంగా ఉంచాలని సూచించారు. టైం టు టైం సిబ్బంది అలర్ట్ గా ఉండాలని ఆయన ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి వీళ్లేదని అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకుని క్షేత్రస్థాయిలో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో కార్యదర్శి నుండి జిల్లా స్థాయి అధికారి వరకు అప్రమత్తంగా ఉండాలని



ఆదేశించారు. తన అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని స్పష్టం చేశారు. చెరువుల సామర్థ్యాలను పరిశీలించి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారు లను ఆదేశించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయ టకు రావొద్దని, ఏ సమయంలో కుండపోత వర్షం పడుతుందో తెలీదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. .పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ శ్రీదేవి, అగ్నిమాపక అధికారి సతీష్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, మత్య శాఖ అధికారి విజయకుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూర్ నాయక్, ఇరిగేషన్ ఈఈలు, వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు రానున్న 72 గంటలు అప్రమత్తంగా ఉండండి

హనుమకొండ, ఆగస్టు 12, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లాలో రానున్న 72 గంటలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సూచించారు. వరంగల్ జిల్లాలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎంతటి భారీ వర్షాలు వచ్చిన ప్రాణ నష్టం వాటిల్లకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలపై వంతెనలపై నుంచి రాకపోకలు లేకుండా చూడాలని మంత్రి సురేఖ సూచించారు. ఎక్కడైనా ప్రమాదవశాత్తూ చిక్కుకుంటే వారిని తక్షణమే బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదే సమయంలో జన నష్టం, పశు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రానున్న 72 గంటల్లో తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా కలెక్టర్లకి ఇచ్చిన నివేదిక ఆధారంగా మంత్రి ఆయా జిల్లా ఉన్నతాధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. అతి భారీ వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలు ఉన్న ప్రాంతాల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వాన్ని సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నాసిరకం బీటీ రోడ్డు పనులపై చర్యలేవి?

**అడిగేందుకు జంకుతున్న అధికారులు**

**కాంట్రాక్టర్ పై  చట్టరీత్య చర్యలు తీసుకోవాలి**

**రోడ్డు నిర్మాణ పనులలో జరిగిన అవినీతి అక్రమాలపై లోకాయుక్తాలో ఫిర్యాదు చేస్తా**

**బిఆర్ఎస్ మంథని నియోజకవర్గం పరిశీలకుడు: పుట్ట ముఖేష్**



కాటారం, ఆగస్టు 10, మేజర్ సూర్య న్యూస్: ధన్వాడ – వయా గోపాల్పూర్ బూడిది పల్లె బీట్ రోడ్డు పనులలో సాయిరాం కన్స్ట్రక్షన్ ?? నాసిరక పనులు చేపట్టిందని బి ఆర్ ఎస్ మంథని నియోజకవర్గ పరిశీలకుడు పుట్ట ముఖేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రతి సంవత్సరం లక్షల రూపాయల నిధులను కేటాయిస్తున్న కొందరి నాయకుల అవినీతి దాహానికి ఆనవాళ్లు లేకుండా పోతున్నాయని ఆరోపించారు. ధన్వాడ నుండి బూడిదిపల్లి, వయా గోపాల్పూర్ వరకు వెళ్లే బీటి రోడ్డు నిర్మాణం నాణ్యత లోపంగా వేసిన కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ కాంట్రాక్టర్ లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయిన సుమారు



45 రోజుల్లోనే రోడ్లన్నీ ధ్వంసమై పోయి కంకర లేచిందని తెలిపారు. బీటీ రోడ్ల నిర్మాణం పనులు పూర్తిగా నాణ్యత లేక భగుబాటుగా మారిపోయాయని తెలిపారు.. డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ వీధులతో సుమారు రూ.11 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారని, అందులో మూడు కోట్లు ఖర్చు పెట్టలేదని, ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టారని ఆరోపించారు. వేసిన 45 రోజుల్లోనే ట్రాక్టర్ వీల్స్ ఒక్కసారి పోతేనే ధ్వంసం అయిపోయిందంటే పనులు నాణ్యత ఎలా ఉందో తెలుస్తూనే ఉందని, ప్రధానంగా ఆ కంపెనీ గుత్తిదారులంతా అధికార పార్టీ నేతల కావడంతో నాసిరకం పనులపై అధికారులు అడిగేందుకు జగ్గుతున్నారని విమర్శించారు. కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పదికాలాలపాటు పదిలంగా ఉండాల్సిన రోడ్లన్నీ మూన్నాళ్ళ ముచ్చటిగానే మారిపోతున్నాయని ఆరోపించారు.అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాగానే గద్దల ఎదురుచూస్తున్న కొందరు అవినీతి అధికారులు పర్సెంటేజీలకు అలవాటు పడి ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని విమర్శించారు. రోడ్డు నిర్మాణం పై ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరపాలని, కాంట్రాక్టర్ నుంచి ప్రతి పైసా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ధన్వాడ నుండి బూడిదపల్లె, గోపాల్పూర్ రోడ్డు వేసిన బీటీ రోడ్డు లో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు జరగడంతో లోకా యుక్తలో ఫిర్యాదు చేస్తానని పుట్ట ముకేష్ తెలిపారు.




## నులి పురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

**పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ సురేష్**



వర్ధన్నపేట ఆగస్టు 12 మేజర్ న్యూస్ సూర్య: నులి పురుగుల నివారణతోనే విద్యార్థుల్లో సంపూర్ణంగా ఆరోగ్యం కలుగుతుందని పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని. మంగళవారం ఇల్లంద గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాల, కేజీవిబీ పాఠశాలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం 2 ఆద్వర్యం లో పాఠశాలలో చేరిన పిల్లలు 5 నుంచి 19 సం లోపు అందరికి ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయతో కలిసి విద్యార్థులకు నూలిపురుగు నివారణ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మాత్రలు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ, ఏఎన్ఎం రమాదేవి,అపరంజి,ఆశ కార్యకర్తలు కోమల,శోభ,అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంచనగిరి కేజీబీవీని తనిఖీ చేసిన ఎక్సైజ్ సూపర్డెంట్



గీసుగొండ ఆగస్ట్ 12 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఎక్సైజ్ సూపర్డెంట్ డి.అరుణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతులు ,వంటశాలను పరిశీలించారు. పాఠశాలలో ఎమైనా సమస్యలు ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ మురళీధర్,ఎక్సైజ్ సీఐ.తాతాజీ తదితరులు పాల్గొన్నారు.




## భారత విద్యార్థి ఉద్యమానికి నాంది ఏ ఐ ఎస్ ఎఫ్

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 12,మేజర్ న్యూస్(సూర్య):అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్ ) 90వ వార్షికోత్సవాన్ని స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం డి యునస్ ముఖ్య అతిధిగా విచ్చేసి సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు 1936 ఆగష్టు 12 న యూపి లోని బనారస్ యూనివర్సిటీ లో ఏర్పడి భారత విద్యార్థి ఉద్యమానికి నాంది పలికిన సంఘం ఏ ఐ ఎస్ ఎఫ్ అని అన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యార్థుల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఏ ఐ ఎస్ ఎఫ్ అని పేర్కొన్నారు.నాడు భారత స్వతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించిందని ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సైతం విద్యార్థి జె ఏ సి లు ఏర్పాటు చేసి వాటికి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సైతం తనదైన పాత్ర నిర్వహించిన సంఘం అని అన్నారు. విద్యార్థి అనే వాడు ఎక్కడున్నా ఒక్కడున్నా ఎగరేస్తాం ఏ ఐ ఎస్ ఎఫ్ జెండా అనే నినాదంతో విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సంఘమన్నారు. విద్యార్థులందరు ఈ జెండాను అందుకొని తమ హక్కుల సాధనకు సమస్యల పరిష్కారం కోసం నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ మాజీ నాయకులు ఎం డి రహ్మాతుల్లా, మండల అధ్యక్షుడు పస్తం పృథ్వీరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## రక్తహీనత సమస్యను అధిగమించాలి

**మండల వైద్యాధికారి - కె.అరుణ్ కుమార్**

**రక్తహీనతపై మోడల్ స్కూల్,కేజీబీవీ విద్యార్థులకు అవగాహన**

గీసుగొండ ఆగస్ట్ 12 మేజర్ న్యూస్ (సూర్య)రక్తహీనతను నివారించేందుకు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి కె.అరుణ్ కుమార్ అన్నారు. మండలంలోని మోడల్ స్కూల్, కేజీబీవి పాఠశాలలో సోమవారం రక్త హీనత వలన కలిగే సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మోడల్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి రక్తహీనతతో బాధపడే విద్యార్థులకు మాత్రలను అందచేశారు.అనంతరం మండల వైద్యాధికారి కె.అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రొలాక్టిన్ ఐరన్,ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ ,నులి పురుగుల నివారణకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.శిశువు నుంచి మొదలుకుని పదో తరగతి చదివే పిల్లల వరకు ఆహార నియమాలు పాటించాని చెప్పారు.పాఠశాలలకు వెళ్లే దశలో విద్యార్థులు రక్తహీనత పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకోవడం ద్వారా రక్తహీనతను ప్రారంభ దశలోనే నివారించవచ్చన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని హ్యాండ్ వాష్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

# భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతేనే ఇళ్ళ నుండి బయటకు రావాలి**

**ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వండి**

**క్షేత్రస్థాయి లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**అత్యవసర పరిస్థితులు అయినందున సెలవులు రద్దు**

**అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలి**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్, ఆగస్టు 12, మేజర్ న్యూస్ సూర్య: రానున్న 72 గంటలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వర్ష సూచన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అతి భారీ వర్ష సూచనల నేపథ్యంలో ముందస్తుగానే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన సహాయక చర్యలు, అప్రమత్తతతో కూడిన సన్నద్ధతపై ఆయా శాఖల వారీగా దిశానిర్దేశం చేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, డిసిపి అంకిత్ కుమార్ ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని, అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజలు కూడా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు, ఆయా శాఖల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లకు సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. రానున్న 72 గంటల పాటు అవసరం ఉంటేనే ఇళ్ళ నుండి బయటకు రావాలని సూచించారు. పరిస్థితులను బట్టి పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలకు సెలవులపై తగు నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. భారీ వర్షాల వల్ల చెరువులు, కాలువ కట్టలు తెగి పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని హితవు పలికారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు కూలిపోవడం వంటివి చోటుచేసుకున్న సందర్భాలలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ట్రాన్స్కో ఎస్.ఈ ను ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, జనజీవనం స్తంభించిపోకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. భారీ వర్షాలతో వరద జలాలు ఏర్పడి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీ.హెచ్.సీలు, ఆసుపత్రులలో సరిపడా మందుల స్టాక్ ను అందుబాటులో పెట్టుకుని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆదేశించారు. కాగా, భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తమై ఉన్నదని, ఎలాంటి పరిస్థితులు తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని, ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద భరోసా కల్పించారు. వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఫాస్ట్ ట్రాక్ పేరుతో అక్రమ వసూళ్లు ఆపాలి

**అడవిలో ఉన్న చెక్ పోస్ట్ ఎత్తివేయాలి**

**తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆందోళన**



గోవిందరావుపేట, ఆగస్టు ,12 (మేజర్ న్యూస్ సూర్య) : పసర ఏటూరు నాగారం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు చెక్ పోస్ట్ పెట్టి వాహనదారుల దగ్గర నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఆరోపించారు. మంగళవారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఫారెస్ట్ చెక్ పోస్ట్ ఎత్తివేయాలని, వాహనదారుల దగ్గర అక్రమ వసూళ్లు ఆపాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ సృజన్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు ప్రైవేటు వాహన ధారుల దగ్గర నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. ప్రతిరోజు వేలాది వాహనాలు జాతీయ రహదారిపై నడుస్తున్నాయని తెలిపారు. జవహర్ నగర్ ప్రాంతంలో నేషనల్ హైవే అథారిటీ వాళ్లు టోల్గేట్ పెట్టి వాహన దారుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఏ చట్ట ప్రకారం జాతీయ రహదారి పై ఫారెస్ట్ అధికారులు వాహనదారుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. అడవులను వన్యప్రాణులను కాపాడాల్సిన ఫారెస్ట్ అధికారులు వసూల్ రాజాలుగా మారారని విమర్శించారు. ఈ ప్రాంతం టూరిస్ట్ కేంద్రంగా మారిందని అనేక ప్రాంతాల నుండి పసర ఎటురునాగారం పరిసర ప్రాంతాల్లోకి ప్రతిరోజు వేలాదిమంది వస్తున్నారని తెలిపారు. వారు నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం అన్యాయమని అన్నారు. వసూలు చేసే అధికారం వీరికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఏ జీవో ప్రకారం వసూలు చేస్తున్నారో బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. ప్రతి వాహనదారుడు ప్రభుత్వానికి రోడ్డు టాక్స్ కడుతున్నారని తెలిపారు. ములుగు జిల్లాలో అటవీ భూగర్భ ఖనిజ చైర్మన్ గా ఉన్న పోదెం వీరయ్య, మంత్రిగా ఉన్న సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో చెక్ పోస్ట్ ల పేరుతో వసూళ్లకు పాల్పోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతిరోజు ఈ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వీరికి చెక్ పోస్ట్ కనబడడం లేదా అని అన్నారు. పసర ఎటురునాగారం మధ్యలో ఉన్న రెండు చెక్ పోస్ట్ లను వెంటనే ఎత్తివేయాలని లేనట్లయితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, తుమ్మల వెంకటరెడ్డి, గోవిందరావుపేట మండల కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి,గొంది రాజేష్, క్యాతం సూర్యనారాయణ, ఐలయ్య, గొర్ల శీను, కవిత, సువర్ణ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి**

**సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలి**

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ**

**పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్**

**పాఠశాల ఉపాధ్యాయుల గైర్హాజర్ పై కలెక్టర్ ఆగ్రహం**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 12 మేజర్ న్యూస్:విదులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాల్టీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన అశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిం చి న జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని రోగుల హాజరు పట్టిక, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి జరుగుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమైన వ్యాక్సిన్లు, ఇతర మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం ప్రక్కనే ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం, పొంతన లేని సమాధానాలు చెప్పడంపై అసహనం వ్యక్తం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కారణం లేకుండా గైర్హాజరు కావడం, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లకు తాళాలు వేసి ఉండడం గమనించిన



జిల్లా కలెక్టర్ మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతమయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారి లక్ష్యాలను అడిగి తెలుసుకుని బాగా చదవాలని సూచించారు. విద్యార్థి లక్ష్య సాధనకు 10వ తరగతి మొదటి మెట్టని ప్రతి విద్యార్థి బాగా చదవాలని, మంచి మార్కులు సాధించాలని సూచించారు.వంటగదిని పరిశీలించి భోజనం ఏవిధంగా ఉందో పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సామానులు భద్రపరచడానికి అవసరమైన ర్యాక్ లు అందిస్తామని తెలిపారు.పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఎంహెచ్ఓ శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిఓ నాగరాజు,ఆర్.ఐ రామస్వామి, హాస్టల్ వార్డెన్ సమ్మయ్య, డాక్టర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి




**జాగ్రత్త లు పాటించండి... అత్యవసరమైతేనే బయటికి రండి**

**ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి**

**క్షేత స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలి**

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**రెవెన్యూ, పోలీస్,వైద్య, ఇరిగేషన్, విద్యుత్,పంచాయతీ రాజ్**

**శాఖల అధికారులు అలర్ట్ గా ఉండాలి... ఎలాంటి నష్టం జరగొద్దు**

**టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయండి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 12, మేజర్ న్యూస్ సూర్య: వచ్చే 3రోజులు వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్ తో కలిసి కలెక్టర్ గూగుల్ మీటింగ్ ద్వారా గ్రామ స్థాయి నుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూ చేసి పలు ఆదేశాలు జారీ చేసారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశా లను అన్ని శాఖల అధికారులు తు చా తప్పకుండ పాటించాలని కలెక్టర్ అన్నారు . గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యత లను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు . కాజ్ వే ల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని, వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్త లు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలని తెలిపారు. శిధిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరా వాస కేంద్రాల ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అన్ని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థుల పట్ల జాగ్రత్త గా ఉండాలని, బయటకు రాకుండా చూడాలన్నారు . పొంగి పోర్లే వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని, వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖ అధికారులు తమ పరిధిలో గల సిబ్బంది తో వెంటనే సమావేశం పెట్టుకొని తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు. టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు . మున్సిపల్ పరిధిలో కూడా కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేసి ప్రజలకు కంట్రోల్ నెంబర్ ని తెలియపరచాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 9052308621 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని, అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.




# ప్రజలందరు అప్రమత్తం ఉండాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 12 మేజర్ న్యూస్ సూర్య: రానున్న 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో వరంగల్ కమిషనర్ పరిధిలోని ప్రజలం దరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని, అలాగే శిదిలావస్థలో ఉన్న భవనాలు, ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పోలీస్ కమిషనర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరం ఉంటేనే బయటకు రావాలని, వెదర్ అప్డేట్స్ ఫాలో అవుతూ పనులు షెడ్యూల్ చేసుకోవా లని, వర్షంలో వాహనం పై ప్రయాణించే వారు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని తెలిపారు. వాహనదారులు నిదానంగా డ్రైవింగ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని, ముఖ్యంగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని, విద్యుత్ స్థంబాల దగ్గర్లో నిలబడటం, తాకడం చేయద్దని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



## ఇందిరా మహిళా శక్తి పై శిక్షణ

గీసుగొండ ఆగస్ట్ 12 మేజర్ న్యూస్ (సూర్య)మహిళలు ఆర్థికంగా ఎదగ డానికే ఇందిరా మహిళా శక్తిని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు డీపీఎం ఫామ్ వరలక్ష్మి అన్నారు.మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గీసుగొండ ప్రగతి మండల సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు గట్టు రాధిక అధ్యక్షతన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల అమలులో భాగంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీపీఎం ఫామ్ వరలక్ష్మి హాజరైనారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా శక్తి డైరీ సంబంధించి పాల సేకరణ దారులను గుర్తించడం,పది సొసైటీలతో గీసుకొండ నుండి రిజిస్ట్రేషన్ చేయడానికి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళను సంఘంలోకి తీసుకురావడం, వయోవృద్ధులతో సంఘాలను తయారు చేయడం,దివ్యాంగుల సంఘాలను,స్నేహ సంఘాలను ఏర్పాటు చేయడం దీనికి సంబంధించి ప్రణాళికను ఈశిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తిలో భాగంగా పెరటి కోళ్ల పెంపకానికి సంబంధించి లబ్ధిదారులను గుర్తించాలని అన్నారు. విద్యా, ఆరోగ్యంకు సంబంధించిన అంశాలు,గ్రామ సంఘాలలో ప్రత్యేకంగా ఎజెండాతో ప్రతి అంశంలో మార్గదర్శకంగా కమ్యూనిటి పనిచేయాల్సిందిగా ఏపిఎం ఈశ్వర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంలు సారయ్య, శ్రీనివాస్,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శోభ సుజాత,వివోఎలు, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగ ఉత్సవాలు

తాడ్వాయి ఆగస్టు 12మేజర్ న్యూస్ సూర్య : 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం లో హర్ ఘర్ తిరంగ ర్యాలీని మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మండల ఇంచార్జి పళ్ళ బుచ్చయ్య హాజరై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తాడ్వాయి బస్ స్టాండ్ వరకు హర్ ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క శక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతికగా నిలిచిన సైనికుల వీరత్వానికి ఆపరేషన్ సింధూర్ పట్ల గర్వంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుదాం అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత దేశం విశ్వ గురుగా ఆవిర్భవించి ప్రపంచదేశాలు అన్ని కూడా భారత దేశానికి తలవంచే పరిస్థితి ఉంది అని అన్నారు. దేశమంటే భారతదేశం పౌరులు అంటే భారతీయులు ప్రపంచ దేశాలు కూడా నేడు భారతదేశం వైపు ఎదురుచూస్తున్నాయి. మేకింగ్ ఇండియాతో ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా భారత దేశం నిలవడం మనందరి ఉమ్మడి విజయం అని పేర్కొన్నారు. భారత సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు.ప్రపంచ దేశాలలో కూడాజైశ్రీరామ్ అనే నినాదాలతో రామ నామం ఉండాలని కోరుకుంటూ ప్రపంచ దేశాలు కూడా హిందుత్వాన్ని స్వీకరించిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 72 సంవత్సరాల పాలనలో భారత్ దేశం యొక్క సంస్కృతి సంప్రదాయములను పాతివేసిందని మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను దేశభక్తిని ప్రతి ఒక్క భారత పౌరునికి అంకితం చేసే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన చేస్తున్నారని ఆపరేషన్ సింధూర్ విజయాలతో ప్రపంచ దేశాలకు కూడా భారతదేశం యొక్క ధైర్య సాహసాలను ప్రపంచ దేశాలకు చూపించిన ఘనత భారత సైన్యందని అన్నారు. భారతదేశాన్ని హిందూ భారతదేశంగా తీర్చిదిద్దడమే భారతీయ జనతా పార్టీ యొక్క అంతిమ




లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్,జిల్లా ఉపాధ్యక్షులు జినుకుల కృష్ణాకర్ రావు,మల్లెల రాంబాబు,జిల్లా మోర్చా అధ్యక్షులు వావిలాల జనార్దన్ నియోజకవర్గ కన్వీనర్ జాడి వెంకట్,జిల్లా కార్యదర్శి మెడిశెట్టి ఓంబ్రా, జిల్లా కౌన్సిల్ మెంబెర్ డ్యాగల సలేందర్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జంగా హన్మాంతరెడ్డి, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన సురేందర్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భూక్యా శ్రీను,మండల కోశాధికారి అలకుంట చిన్న,బూత్ అధ్యక్షులు చెవుగాని రఘుబాబు మండల పార్టీ నాయకులు జీడీ ప్రశాంత్ వర్దెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలోనే పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు విడుదల చేయాలి

### కళాశాల సమయంలోబస్సు సౌకర్యం కల్పించాలని

### ఐటీడీఏ ముట్టడించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్

### ఐటీడీఏ ముట్టడించిన ఎస్ఎఫ్ నాయకత్వం

ఏటూరునాగారం. ఆగష్టు 12. మేజర్ న్యూస్ సూర్య: గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కళాశాల సమయంలో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వై జంక్షన్ నుంచి ర్యాలీతో ఐటీడీఏ ముట్టడించడం జరిగింది. అనంతరం ఐటీడీఏ ఏపీఓ ఏపీఓ వసంతరావు డిడి పోచం కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుంచి పెండింగ్లో ఉన్న మెస్ కాస్ఫోటిక్ బిల్లులు విడుదల గాక వార్డెన్లు చైన్ల నిత్యం బ్యాంకులో పెట్టి ఆశ్రమ పాఠశాల హాస్టల్ లోనే వార్డెన్లకు రోజురోజుకు ఖర్చులు అధిక భారం అవుతున్నది తప్ప బిల్స్ అయితే విడుదల కావడం లేదు వార్డెన్లు రోడ్డున పడే పరిస్థితి కూడా కనపడుతుంది అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న మిస్ కాస్మోటిక్ బెల్స్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలో పూర్తిస్థాయిలో టీచర్లు, బాత్రూంలు మరుగుదొడ్లు , హాస్టల్లో ఫ్యాన్లు, పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలోనే పూర్తిస్థాయిలో బాత్రూంలో మరుగుదొడ్లు ఫ్యాన్లు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు గరల్స్ హాస్టల్ లోనే గరల్స్ వర్కర్లే ఉండాలి అదేవిధంగా రాయనగూడెం ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో లేవు అదేవిధంగా తుపాకులగూడెం కన్నాయి గూడెం వాజేడు వెంకటాపురం మంగపేట ప్రాంతాల నుంచి డిగ్రీ ఐటిఐ




జూనియర్ కళాశాలకు వందలాది మంది విద్యార్థులు వస్తుంటారు కళాశాల సమయంలో బస్సు సౌకర్యం లేక రోజు రోజుకు ప్రైవేటు వాహనాలకు రావాలంటే చదువులు మార్గమధ్యలోనే ఆగిపోతున్నాయి సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ కేజీ రివర్స్మెంట్ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ప్లీజ్ రియంబర్స్మెంట్ విడుదలగాక దాంతోపాటు పెండింగ్లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాక పేద మధ్యతరగతి విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో దశల వారి పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ, టి, ఎల్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు కోకిల బాలు, జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు, మండల నాయకులు రాకేష్, సాంబశివరావు, హేమంత్ ,జస్వంత్ సంతోష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఆర్.జీ.పి.ఆర్.ఎస్ తో రాజ్యాంగ సంరక్షణ




## న్యాయకత్వ లక్షణాలున్నావారు ఆర్.జీ.పి.ఆర్.ఎస్ లో చేరాలి

### నేషనల్ ఆఫీస్ బేరర్- ఇనమల్ హాసన్

### ఎస్.ఓ.బి రడం భరత్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ హంట్ సమావేశం

గీసుగొండ ఆగస్ట్ 12 మేజర్ న్యూస్ (సూర్య): ఆర్.జీ.పి.ఆర్.ఎస్ తో రాజ్యాంగ సంరక్షణ జరుగుతుందని,నాయకత్వ లక్షణాలు ఉన్న వాళ్ళు ఆర్జీపిఆర్ఎస్ సంస్థలో చేరి ప్రజాక్షేత్రంలో పాల్గొనాలని నేషనల్ ఆఫీస్ బేరర్ ఇనమల్ హాసన్ అన్నారు.మంగళవారం ఊకల్ సమీపంలోనీ ఎస్.ఎస్ గార్డెన్ లో వరంగల్ జిల్లా స్థాయి ఆర్.జీ.పి.ఆర్.ఎస్ టాలెంట్ హంట్ సమావేశం ఎస్ఓబి రడం భరత్ ఆద్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన నేషనల్ ఆఫీస్ బేరర్,నేషనల్ కన్వీనర్ ఇనమల్ హాసన్,విశిష్ట అతిథిగా సిద్దేశ్వర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇనమల్ హాసన్ మాట్లాడుతూ ఈ సమావేశం కేవలం సమీకరణ వ్యాయామం కాదని,ఆర్జిపిఆర్ఎస్ ఫ్రేమ్వర్క్ ఊహించిన విధంగా విలువ ఆధారిత స్థానిక నాయకత్వాన్ని గుర్తించి కనెక్ట్ చేయడానికి ఒక నిజమైన ప్రయత్నం అన్నారు.ఈ ప్రోగ్రామ్,జిల్లా స్థాయి సర్వో దయ సంకల్ప్ ప్రోగ్రామ్,మండల స్థాయి పాదయాత్ర కార్యాచరణ గురించి,నాయకత్వ లక్షణాలు ఉన్నా నాయకులు ప్రజా క్షేత్రంలో పాల్గొని ప్రజల సమస్యలపై అవగాహన కల్గి ఉండి సమాజంలో ఉన్న అన్ని కులాలకు,మతాలకు సంబంధించిన ప్రజల హక్కులను ఆర్జిపిఆర్ఎస్ కార్యకర్తలుగా రక్షించడం అంటే రాజ్యాంగ సంరక్షణ అవుతుంది అని తెలిపారు.అదేవిధంగా ఆర్జిపిఆర్ఎస్ స్టేట్ చైర్మన్ సిద్దేశ్వర రావు మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి సమాజంలో నాయకుడిగా నిర్మాణం అవ్వడానికి ఆర్జిపిఆర్ఎస్ సంస్థ ఒక గొప్ప అవకాశాన్ని ఇస్తుందని,ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని




సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆర్జీపీఆర్ఎస్ స్టేట్ ఆఫీస్ బేరర్(ఎస్ఓబి)రడం భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు,విధి విధానాలను గ్రామ,మండల స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడానికి నాయకుడిగా ఎదగడానికి గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి నాయకుడిగా బాధ్యతలు స్వీకరించడానికి అద్భుతమైన అవకాశాన్ని ఆర్.జీ.పి.ఆర్.ఎస్ ప్రతి ఒక్కరికి ఇస్తుందన్నారు.త్వరలో జరగనున్న జిల్లా స్థాయి సర్వోదయ సంకల్ప ప్రోగ్రాం,మండల స్థాయి పాదయాత్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని రాజ్యాంగ సంరక్షణలో పాలుపంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కొత్తపెల్లి శ్రీనివాస్,గీసుకొండ మండలం వైస్ ఎంపీపీ రడం శ్రావ్య, ఊకల్ మాజీ ఎంపిటిసి బేతినేని వీరారావు,శాయంపేట మాజీ ఎంపిటిసి కాయిత బిక్షపతి,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పోలబోయిన సాకేత్, మండల యూత్ నాయకులు పేర్ల శ్రవణ్,గీసుకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంద అనిల్,యువజన నాయకులు దౌడు అజయ్,వివిధ మండల మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు ,యువజన నాయకులు పాల్గొన్నారు.

# జలకల సంతరించుకున్న చెక్ డ్యాం



వర్ధన్నపేట ఆగస్టు 12 (మేజర్ న్యూస్ సూర్య): గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్ధన్నపేట పట్టణంలోని చెక్ డ్యాం నిండి పొంగిపొర్లుతుండడంతో జలకల సంతరించుకుంది. చెక్ డ్యాం నిండడంతో పరిసర ప్రాంతాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని రోజులు వర్షాలు లేక వరి నాట్లు వేయక వర్షాల కోసం ఎదురుచూసిన రైతులకు సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రైతుల్లో నూతన ఆనందం సంతరించుకుంది. రైతులు వరి నాట్లు వేయడానికి ధైర్యంతో ముందుకు సాగుతున్నారు. వర్ధన్నపేట పట్టణంలోని బండ చెరువు కొద్ది మేర నీరు చెరగా, అక్కకుంట. మత్తడి పోస్తుంది. జిల్లాలో పెద్ద చెరువుల్లో ఒక్కటైన కోనరెడ్డి చెరువులోకి నీరు మాత్రం రాలేదు. కోనారెడ్డి చెరువులోకి నీరు వచ్చే ప్రధాన నీటి వనరుగా ఉన్న కట్టు కాలువ మధ్యలో తెగిపోడంతో అక్కడ నుంచి ఏమాత్రం నీరు రావడం లేదు. ఈ వర్షాలు వరి పంటకు మేలు చేసే విధంగా ఉండగా పత్తి, మొక్కజోన్న, తదితర వంట' చేనులో నీరు చేరడంతో రైతులకు ఇబ్బందిగా మారింది.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ బెల్లంకొండ మల్లారావు

### మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు

### ఘనంగా బెల్లంకొండ మల్లరావు 75 జయంతి

మల్హర్, ఆగష్టు 12 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలోని ప్రదాన సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ఎంపిపి బెల్లంకొండ మల్లారావు 75వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ చీకటి రోజులలో ఉన్నా మారుమూల తాడిచర్ల మండలంలోని గ్రామాలకు కరెంట్,రహదారి సౌకర్యంతో పాటు విద్య. వైద్యాన్ని తీసుకచ్చిన నాయకుడు స్వర్గీయ బెల్లం కొండ మల్హర్ రావు అని అన్నారు. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహ నేత అని ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు, యూత్ అధ్యక్షులు జాగిరి హరీష్, మాజీ మండల అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, బూడిది మల్లేష్, నాయకులు అన్నమనేని మాధసుధన్ రావు, మాచర్ల సురేష్ గౌడ్, అక్కినవేని సమ్మయ్య, బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గురువు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించిన పూర్వ విద్యార్థులు




స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్),మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడుగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన రేకుల వరదా రెడ్డి వారి స్వగ్రామమైన చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామంలో అనారోగ్య కారణాలతో ఆదివారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు.ఈ వార్త తెలుసుకున్న 94-95 లో 10 వతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం తమ గురువు భౌతికకాయానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన పని చేసిన సమయంలో విద్యార్థులను క్రమశిక్షణగాఉంచుతూ తమ భష్యత్తుకుబంగారు బాటలు వేశారని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. పాఠశాల గ్రౌండ్ లో ఆయన ఉన్నంతసేపు నిశ్శబ్ద వాతావరణం ఉండడం ప్రతిరోజు తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు మూడు పేజీలు రాయండి అని చెప్పడం అలా రాసినట్లయితే రైటింగ్ బాగుంటదని చెప్పేవారని అన్నారు. ఎంతోమందికిక్రమ శిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పి విద్యావంతులను చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. విద్యార్థులకే కాదు ఆయన అంటే టీచర్లకు కూడా ఒక రకమైన భయం ఉండేదని ఆ భయంతో వారు సకాలంలో పాఠశాలకు వచ్చి విద్యార్థులకు బోధన చేసేవారని పేర్కొన్నారు.ఆయన వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న ఎంతోమంది విదేశాలలో ఉన్నత స్థాయిలలో స్థిరపడడం ఆయన క్రమశిక్షణకు నిదర్శమన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలి




## టేకుమట్లలో ఘనంగా తిరంగా యాత్ర

### బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్

టేకుమట్ల ఆగస్టు 12 మేజర్ న్యూస్ సూర్య:టేకుమట్ల మండల కేంద్రంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా హర్ గర్ తిరంగా యాత్ర ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు పౌరులు అందరు జాతీయ జెండా ను పట్టుకొని తిరం గా ర్యాలీ నిర్వహించారు అనంతరం గుర్రపు నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి దేశం ధర్మం వైపు పయనించాలని, దేశభక్తిని కలిగి భారతీయులంతా ఐకమత్యంగా ఉండాలని స్వతంత్ర ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేసి మనకు స్వాతంత్రం కలుగజేశారని ఈసారి 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ కూడా ఘనంగా నిర్వహించుకోవాలని యువత చెడుదారుల వైపు పోకూడదని ప్రతి ఒక్కరు సోదరా భావంతో కలిగి ఉండి మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మన వంతు సహాయ సహకారాలు అందజేయాలని ఎంతోమంది మన దేశం వైపు చూస్తూ దేశాన్ని విచ్చిన్నం చేయాలని చూస్తున్నారని మనందరం ఐకమత్యంగా ఉండి అలాంటి వారిని రానివ్వకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య , గాజుల అజయ్ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు దేశెట్టి గోపాల్ , జిల్లా బిజెపి సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి, బట్టల మొగిలి ,



మండల ఉపాధ్యక్షులు శ్రీపతి రవి , బీజేవైఎం మండల మాజీ అధ్యక్షులు పంజల కుమార్ గౌడ్ , వివిధ గ్రామాల భూతు అధ్యక్షులు: ఆరె అశోక్ బీస సదయ్య , మూడేత్తుల కొమురయ్య, శ్రీపతి శివకుమార్ గౌడ్, దుస్స శివ, మంద వెంకటేష్, చిలుక మహేందర్, తోడేటి అరుణ్, దుస్స రాజయ్య హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ములుగు జిల్లా సెక్రటరీగా మూడవసారి ఏకాగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా

# వాడ బలిజ సేవ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం




వెంకటాపురంనూగూరు ఆగస్టు 12 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామంలో వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తోట మల్లికార్జున రావు సగృహం నందు సాల్వతో సత్కరించి సీట్లు పంచుతూ శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర వి బి ఎస్ అధ్యక్షులు డర్ర దామోదర్ మాట్లాడుతూ40 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని పనిచేస్తూ పేద ప్రజల మన్ననలు పొందుతూ వార్డ్ మెంబర్ స్థాయి నుండి సొసైటీ ప్రెసిడెంట్ మండల సెక్రటరీగా ములుగు జిల్లా సెక్రటరీగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన ఘనత మల్లికార్జున రావు కి దక్కుతుందని తెలియజేశారు ముఖ్యంగా ఆయన మన కులంలో పుట్టి మన కులంలో పెరిగి సిపిఐ పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ ఇంకోవైపు వాడ బలిజ సేవా సంఘాన్ని తనదైన శైలిలో తన వంతు సహాయంగా సూచనలు సలహాలు ఇస్తూ రాష్ట్ర సలహాదారుగా రాష్ట్ర అధికార ప్రతినిధిగా సంఘానికి ఎంతో కృషి చేస్తూ అండగా ఉంటూ సంఘాన్ని ముందుకు నడిపేందుకు తన వంతు కృషి చేయడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ , రాష్ట్ర సీనియర్ నాయకులు అల్లి సూరిబాబు , అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్ ,వెంకటాపురం మండల అధ్యక్షులు బొల్లె సునీల్, చర్ల మండల అధ్యక్షులు ఎర్రావుల ప్రేమ్, మండల ఉపాధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శి తోట సతీష్, డర్ర రవి, డర్ర గోపి, కొప్పుల మల్లయ్య, కారాపు వెంకటేశ్వర్లు, బానారి సమ్మయ్య, పానెం యశ్వంత్, టేకుల దామోదర్, వాదం నాగార్జున, సనుగొండ లక్ష్మీనారాయణ, పానెం శ్రీను, సనగుండ పోతురాజు, రాణి బోయిన నాగేంద్రబాబు, బొగట నరేష్, కొప్పుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.






## ఆకస్మిక తనిఖీలు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు

మల్హార్, ఆగస్టు 12 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని రుద్రారం గ్రామంలోని డిసిఎంఎస్ రుద్రారం ఎరువుల దుకాణంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులను, బిల్లు బుక్ లను పరిశీలించారు. ఎరువుల దుకాణాల ఎదుట తప్పనిసరిగా స్టాక్ బోర్డును, ధరల పట్టికను వినియోగ దారులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులకు ఎరువులు ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఎరువుల దుకాణం లో తీసుకున్నా ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్ చీటి తీసుకోవాలి. అని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో మహదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్,మల్హార్ రావు మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో వైభవంగా లక్ష్మీ గణపతి హోమం



మల్హార్, ఆగస్టు 12 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లోని హనుమాన్ ఆలయంలో మంగళవారం సంకష్ట చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు సిద్ధార్థ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా లక్ష్మీ గణపతి హోమం, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంకష్ట చతుర్దశి పర్వదినం మంగళవారం రావడం అత్యంత శ్రేష్ఠమైన రోజు అని హిందూ పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున కఠినమైన ఉపవాసంతో అత్యంత భక్తి శ్రద్ధలతో గణేశుడికి పూజలు చేయడం వల్ల తమ తమ సమస్యలు తీరి సుఖసంతోషాలతో అష్టైశ్వర్యములు కలుగతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాబట్టి ఈ పర్వదినం సందర్భంగా తాడిచర్ల గ్రామానికి చెందిన పలువురు భక్తులు పెద్ద ఎత్తున భక్తి శ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి



స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్), ఆగస్టు12 ,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని రైతు వేదికలో 5 లక్షల రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని ఏఈ ఓ బూర్ల నర్సింహులు మంగళవారం తెలిపారు. 18సంవత్సరాల నుంచి 59సంవత్సరాల మధ్య ఉన్నటువంటి రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జూన్ 5 వ తేదీ 2025 నాటికి పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన ప్రతి ఒక్కరూ అప్లికేషన్ చేసుకోవాలని సూచించారు. భీమా దరఖాస్తు కొరకు రైతు భీమా అప్లికేషన్ ఫారం, ఆదార్ కార్డు జిరాక్స్, భూమి పాస్ బుక్ జీరాక్స్, నామిని ఆదార్ కార్డు జిరాక్స్ తో మల్కాపూర్ రైతు వేదిక నందు సంప్రదించాలని సూచించారు.ఆగస్టు 13 (బుధవారం) చివరి తేదీ కావున రైతుసోదరులందరూ దరఖాస్తు చేసుసుకోవాలని తెలియజేశారు.

# నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**భారీ వర్షాల నేపథ్యం లో**

**ప్రజలు అప్రమత్తం గా ఉండాలి**

**క్షేత్రస్థాయిలో పర్యటించి నీట మునిగిన ఇళ్ల**

**కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి**

**సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను**

**ఆదేశించిన ఎమ్మెల్యే నాగరాజు**



వరంగల్ ఆగస్ట్ 12 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్ గ్రామంలో కురిసిన అకాల వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో జలమయం అయ్యి ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్షేత్రస్థాయి లో అధికారులతో కలిసి ముంపు ప్రాంతాలను సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్షపు నీరు బయటకు వెళ్లే స్ట్రాం వాటర్ డ్రైన్ లు ఇరుకుగా ఉండడం వల్ల నీటి ప్రవాహం లో ఇబ్బందుకు ఏర్పడు తున్నాయని, ప్రస్తుతం కచ్చ కాలువ జీ డబ్ల్యూ ఎం సి తరపున అట్టి నాలా ను విస్తరించడానికి పనులు కొనసాగుతున్నాయని, లోతట్టు ప్రాంతాలలో ఎమర్జెన్సీ ప్లాన్ కింద చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం రాత్రి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆదేశాల మేరకు లోతట్టు



ప్రాంతాల్లో ఉండే ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజల కోసం ఆహారంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులు భారీగా నీరు నిలిచి ఉండే లోతట్టు ప్రాంతాలకు మున్సిపల్ అధికారులు సిబ్బంది క్షేత్ర స్థాయి లో సంసిద్ధం గా ఉన్నారని వర్షపు నీటిని వేగవంతంగా బయటకు పంపించడానికి కచ్చా కాలువల ద్వారా పంపించడం జరుగుతుందని, శాశ్వత పరిష్కారం కోసం నాలా ను విస్తరించడం తో పాటు డ్రైన్ ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సమీప ప్రాంతాల్లో ఉన్న పునరావాస కేంద్రం ఎస్ ఆర్ నగర్ లో శుభం గార్డెన్ లో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం అల్పాహారం అందజేయడం జరిగిందని లంచ్ తో పాటు డిన్నర్ కూడా అందజేస్తామని అన్నారు. ప్రజల అవసరాల కోసం వరంగల్,హన్మకొండ కలెక్టరేట్ లతో పాటు బల్దియా ప్రధాన కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 18004251980, మొబైల్ నంబర్: 9701999676 అందుబాటు లోకి తెచ్చారని ప్రజలు ఈ నంబర్ లలో సంప్రదించాలని పేర్కొన్నారు. జీ డబ్ల్యు ఎం సి తరపున 2 డిఆర్ఎఫ్ బృందాలు 24స7 మూడు షిఫ్టులలో పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లే నిధులు కేటాయింపజేసి వచ్చే వర్ష కాలం నాటికి చుక్కనీరు నిలవకుండా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచర్ల స్టాలిన్ తో పాటు డివిజన్ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వినాశనకర విధానాలతో దూరమవుతున్న విద్యా వైద్యం

**ఉచిత విద్యా వైద్యంకై ప్రజా పోరాటాలే శరణ్యం**

**ఎ ఐ ఎఫ్ డి వై - ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర సదస్సులో ప్రొఫెసర్ వినాయక రెడ్డి,ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**



హనుమకొండ, ఆగస్టు 12, మేజర్ న్యూస్ సూర్య: పాలకుల వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించాల్సిన విద్య వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా పేద మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. మంగళవారం అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం- ప్రభుత్వ రంగం అనే అంశంపై రాష్ట్ర సదస్సు ఎ ఐ ఎఫ్ డి వై - ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి పల్లె మురళి ల అధ్యక్షతన హనుమకొండ ప్రెస్ క్లబ్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ వినాయక రెడ్డి, గాదగోని రవి గార్లు మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే



దేశాభివృద్ధి జరుగుతుందని కానీ వాటికి మూల కారణమైన విద్య వైద్యాన్ని వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత దూరంలో ఉంచారని ప్రభుత్వ రంగంలో కొనసాగాల్సిన విద్యా వైద్య రంగాలను నీరుగార్చి ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించి దోచుకునేందుకు పాలకవర్గాలు వీలు కల్పించాలని 1991లో తీసుకువచ్చిన నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధానా రూపకల్పన చేశారని ఈక్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఆస్పత్రులు పూర్తిగా నీరుగార్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించకుండా పరోక్షంగా ప్రైవేటు విద్యా వైద్య వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందని అందులో భాగంగా కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందని, కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా ప్రైవేటు విద్యాసంస్థలను ప్రైవేటు



ఆసుపత్రులను పట్టించుకునే నాధుడే లేరని అన్ని వ్యాపారాల కంటే విద్యా వైద్య వ్యాపారం కొన్ని వందల రెట్లు జరుగుతున్నదని ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని విపరీతమైన ఫీజులను దండుకుంటున్న కనీస నిబంధనలను పాటించకపోయిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులను కేటాయించి పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రజల వైద్యానికి తగిన తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వైద్య రంగాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పాలకులపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్ వస్కుల మట్టయ్య రాష్ట్ర కార్యదర్శులు వనం సుధాకర్ గడ్డం నాగార్జున బాలికల రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి కుంభొా సుకన్య నర్ర ప్రతాప్ మంద రవి కొత్తకొండ రాజమౌళి తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, పోతుగంటి కాశి, టీ.కుమార్, గడ్డం శ్రీకాంత్, సుల్తానా బేగం, పొలబోయిన రాజు, మార్త నాగరాజు, రజియా బేగం,ఐతమ్ నగేష్, మలోతు సాగర్.రామస్వామి తదితరులతోపాటు ఆయా సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక మిస్సింగ్: ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**ఆత్మకూరు, ఆగస్టు 12, మేజర్ న్యూస్ (సూర్య):**
ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దాపురం గ్రామంలో ఓ మైనర్ బాలిక అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఫిర్యాదు వివరాల ప్రకారం, పెద్దాపురం స్థానికులైన వేల్పుల గణేష్ సరిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిలో చిన్న కూతురు వేల్పుల సిరి (పదవ తరగతి విద్యార్థిని) ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయినట్లు సమాచారం.బాలిక ఎత్తు సుమారు నాలుగున్నర అడుగులు, చామన చాయ రంగులో ఉండి, ఇంటి నుండి వెళ్లే సమయంలో పింక్ కలర్ పంజాబీ డ్రెస్ ధరించిందని తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై ఆత్మకూరు ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ, "ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, బాలిక కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాం," అని తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, ఎవరికైనా బాలిక గురించి సమాచారం తెలిస్తె వెంటనే ఆత్మకూరు పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా రావుల జన్మదిన వేడుకలు



**నెల్లికుదురు ఆగస్ట్ 12, మేజర్ న్యూస్ (సూర్య)**
మండలంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రామన్నగూడెం గ్రామానికి చెందిన నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ రావుల సతీష్ జన్మదిన వేడుకలనుమండలకేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నం క్రాంతి, కొప్పు శ్రీను, దాసరి ప్రకాష్, తుళ్ళ వెంకన్న, మాధురి ప్రశాంత్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లోకురిసేవర్షాలతోప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై చిర్ర రమేష్ బాబు

**నెల్లికుదురు ఆగస్టు 12 మేజర్ న్యూస్ (సూర్య)**



వరుసగా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేష్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని వావిలాల శివారు తొర్రూర్ నుండి మహబూబాబాద్ వెళ్లే రహదారిపై ఏర్పా టు చేసినాకాజ్వేలపై నుండి ప్రవహిస్తున్న వరదను పరిశీలించిన ఎస్సై రమేష్ బాబుమాట్లాడుతూ ఎడతెరిపిలేకుండావిస్తారంగా కురుస్తున్న వర్షాలవలనమండలంలోనివాగులు,వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగాఉండాలని ఎస్సై సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి నదులు,వాగులు,వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం

# కలిగిస్తే కఠిన చర్యలు

**విసిబుల్ పోలిసింగ్ ఉండాలి. ప్రతి పిర్యాదు పై స్పందించాలి. రౌడీ షీటర్లు, అనుమానితులపై నిఘా ఉంచాలి. మహబూబాబాద్ డి ఎస్ పి. ఎన్. తిరుపతి రావు .**



**కురవి ఆగస్టు 12,మేజర్ న్యూస్(సూర్య ):**
సద్భావం తో వున్నవారికే స్నేహ పూర్వక పోలీసింగ్ అని, దీని పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ డి ఎస్ పి .ఎన్. తిరుపతిరావు అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీ లో భాగంగా కురవి పోలీస్ స్టేషన్ ని డి ఎస్ పి ఎన్. తిరుపతి రావు సందర్శించారు. కార్యక్రమం లో భాగంగా డి ఎస్ పి. మొక్క ను నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో సీజ్ చేసిన



వాహనాల గురించి అరా తీసి ఎస్సై గంద్రాతి సతీష్ కి పలు సూచనలు చేసారు. పోలీస్ సిబ్బంది కిట్, పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించారు.సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డి ఎస్ పి మాట్లాడుతూ విసిబుల్ పోలీసింగ్ ఉండాలని అన్నారు. ప్రతి పిర్యాదుపై స్పందించాలని, జవాబుదారితనం గా ఉండాలని ఆయన అన్నారు. రౌడీ షీటర్స్, అనుమానితులపై నిఘా ఉంచాలని సూచించారు. స్థానిక ఎన్నికల దృష్ట్యా అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుండి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని, సెన్సిటివ్ గ్రామాలను తరచూ సందర్శించాలని ఆయన అన్నారు. గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా గ్రామస్తులను ప్రోత్సహించాలని సూచించారు.కార్యక్రమం లో మహబూబాబాద్ రూరల్ సి ఐ. పి. సర్వయ్య ,ఏ ఎస్ ఐ వెంకన్న, కురవి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో చైన్ స్నాచర్లను పట్టుకున్న పోలీసులు

## గంటలో కేసును చేదించిన మహబూబాబాద్ జిల్లా పోలీసులు.



**మహబూబాబాద్ ఆగస్టు 12 మేజర్ న్యూస్ (సూర్య)**
మహబూబాబాద్ జిల్లాలో ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇద్దరు చైన్స్ స్నాచర్లను ప్రజల సహకారంతో జిల్లా పోలీసులు ఒక గంట వ్యవధిలో పట్టుకొన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని షామిలీ జిల్లాకు చెందిన వికాస్ కుమార్, తండ్రి. జోగేంద్ర సింగ్,వయసు 26 సంవత్సరములు, రాజపుత్ కులం, వెల్డింగ్ వర్కర్, నివాసం లక్కగ పుర, పామిలీ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్టం,శుభం కుమార్, తండ్రి. సోను, వయసు 19 సంవత్సరములు, రాజపుత్ కులం, బార్బర్ పని, షామిలీ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులలో వికాస్ కుమార్ గతంలో ఉత్తర ప్రదేశ్ రాష్టంలో పలు దొంగతనాలు, దోపిడీలు, హత్యాయత్నం, అక్రమ ఆయుధాలు కలిగి ఉండడం వంటి పలు నేరాలలో నిందితుడిగా ఉండి జైలు శిక్షణ కూడా అనుభవించాడని, ఆగస్టు 8వ తేదీన వికాస్ కుమార్, శిఖదం కుమార్ తో కలిసి దక్షిణ భారతదేశానికి (తెలుగు రాష్ట్రాలకు) వచ్చి దొంగతనాలు, దోపిడీలు చేసి అక్రమంగా డబ్బు సంపాదండాలనే ఉద్దేశంతో, షామిలీ నుండి ఢిల్లీకి వచ్చి అక్కడ నుండి కేరళ ఎక్స్ప్రెస్ లో 9వ తేది రాత్రి విజయవాడకు చేరుకున్నారని తెలిపారు. విజయవాడలో అక్కడ, ఇక్కడ తిరిగి మరసటి రోజు సాయంత్రం విజయవాడ నుంచి ఖమ్మం చేరుకొని ఎలాగైనా దొంగతనాలు చేయాలనే ఉద్దేశంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రెక్కీ చేసి, తెల్లవారి రోజు అక్కడ పార్కు చేసి ఉన్న పల్సర్ బైక్ దొంగతనం చేసి, అట్టి బండిమీద ఇద్దరు కలిసి మళ్లీ ఏదైనా దొంగతనం లేదా దోపిడీ చేయాలని ఉద్దేశంతో ఖమ్మం నుండి తొర్రూర్ వైపుకు వస్తూ మార్గమధ్యలో మాటేడు లో ఉదయము 7:30 గంటల సమయంలో రోడ్డు మీద ఒంటరిగా ఉన్న మాటేడు గ్రామానికి చెందిన ముత్యం ప్రేమలీల, వయసు 55 సంవత్సరములు అను మహిళ కనబడగా, ఆమెను కత్తితో బెదిరించి, చెంప మీద కొట్టి, ఆమె మెడలో సుమారు మూడు (3) తులాల బంగారు గొలుసు లాక్కొని, తిరిగి దంతాలపల్లి వైపు వెళ్ళినారన్నారు.విషయం తెలుసుకున్న దంతాలపల్లి బ్లూ కోల్ట్ కానిస్టేబుళ్లు ఆకుల గణేష్, పి సి నెంబర్ 05 మరో కానిస్టేబుల్ కె. లోకేష్, పిసినెంబర్.55 వారిని వెంబడించగా మద్దిరాల పి ఎస్ పరిదిలో వేములపల్లి వైపు పారిపోగా విషయం తెలుసుకున్న దంతాలపల్లి ఎస్సై పి రాజు అక్కడి గ్రామస్తులు మల్లం లింగయ్య, పాక సాయి, పాక ఉదయ్, బిక్షపతి లకు ముందస్తుగా సమాచారం చేరవేసి, తొర్రూర్ ఎస్సై ఉపేందర్, దంతాలపల్లి ఎస్సై రాజు అందరూ కలిసి నేరస్తులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు.నిందితుల నుండి పల్సర్ బైక్ టి ఎస్ 27 గ్రాముల గోల్డ్ రికవరీ చేయడం జరిగింది. నిందితులను పట్టుకోవడంలో సహకరించిన ప్రజలకు, బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ గణేష్, లోకేష్, చొరవ చూసిన ఎస్సై తొర్రూర్,దంతాలపల్లి ఎస్ ఐ లను, వారిని కోఆర్డినేట్ చేసిన తొర్రూర్ సిఐ డిఎస్పీ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి అభినందించారు.

# పంట దిగుబడులు పెంచుకోవాలి



**మహబూబాబాద్, ఆగస్టు 12 మేజర్ న్యూస్ (సూర్య)**

శాస్త్రవేత్తల సలహాలను పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలని కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ సెంట్రల్ తెలంగాణ జోన్ హెడ్ డాక్టర్ సుచిత్ర అన్నారు.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని జె.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల ఆధ్వర్యంలో మంగళవారం మల్యాల లో షెడ్యూల్డ్ కులాల రైతులకు షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో ఉద్యాన పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం,పండ్ల మొక్కల వితరణ కార్యక్రమం నిర్వహించి, మిరపలో నల్ల తామర పురుగుల సమగ్ర, యాజమాన్యం పై కర పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యాన పంటల ఆవశ్యకత, ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిమాండ్, భవిష్యత్తు వ్యాపార అవకాశాల గురించి, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం చేస్తున్న పరిశోధనలు గురించి రైతులకు వివరించారు. రైతులకు మామిడి తోటల ఏర్పాటు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం గురించి వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేయాలని, ఎరువుల వాడకం తగ్గించి, సహజ వ్యవసాయాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు, కోకో సాగు అవకాశాలు, ఆయిల్ పామ్ పంట సాగుతో వచ్చే లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు కోసం ఇస్తున్న ప్రభుత్వ రాయితీలను వినియో గించుకోవాలన్నారు. జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త,అధిపతి కత్తుల నాగరాజు మాట్లాడుతూ వర్షాకాలం సాగుకు అనువైన అధిక దిగుబడి నిచ్చే కూరగాయ రకాల గురించి వివరిస్తూ, రైతులు మిరప తోటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. కె.వి. కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కవిత మాట్లాడుతూ ఉద్యాన పంటలలో పురుగుమందులను విచక్షణారహితంగా మోతాదుకు మించి వాడకూడదని అలా వాడితే పురుగులకు నిరోధక శక్తి పెరిగి, రైతులు పాటించే సస్యరక్షణ చర్యలకు అవి లొంగవని తద్వారా పంట నష్టం అధికమవుతుందని, పురుగుమందులను పిచికారి చేసిన తర్వాత వెంటనే పంటకోత చేపట్టరాదని, దానివల్ల పంట ఉత్పత్తిలో పురుగుమందుల అవశేషాలు ఎక్కువగా ఉండి క్యాన్సర్ కి దారితీస్తుందన్నారు.శాస్త్రవేత్త క్రాంతి కుమార్ ఉద్యాన పంటలలో ఎరువుల యాజమాన్యం, మట్టి పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా పంట కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకూడదని, భూసార%శీ% కాపాడుకో వాలన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాటా ్లడుతూ మిరపను ఆశించే తెగుళ్లు కీటకాల సమగ్ర నివారణ గురించి రైతులకు వివరించారు. యూనివర్సిటీ సూత్రీకరించిన సమగ్ర యాజ మాన్య పద్ధతులను అవలంబిస్తే మిరపలో చీడపీ డలను సమర్ధవంతంగా అరికట్టవచ్చన్నారు. అనంతరం కె వి కే శాస్త్రవేత్త సుహాసిని మాట్లాడుతూ మామిడి, ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేసే విధానాన్ని కూలంకషంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులను సాధించిన పలువురు రైతులను శాస్త్రవేత్తలు అధికా రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులు, హెచ్.ఆర్.ఎస్. శాస్త్రవేత్తలు, కె.వి.కె శాస్త్రవేత్తలు,తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే దళితులపై పెరుగుతున్న దౌర్జన్యాలు

**బీసీ రిజర్వేషన్ బిల్లుకు బిజెపి ఆటంకం**

**కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**

**తుటి దేవదానం బోట్ల శేఖర్**





**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఆగస్టు 12):-**

బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై రోజురోజుకి దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని ప్రత్యేకించి ఉత్తర ప్రదేశ్ లో గత పదకొండు ఏళ్ల కాలంలో 59 వేల దౌర్జన్యాలు జరిగాయని డబుల్ ఇంజన్ సర్కార్లోనే దౌర్జన్యాలు ఎక్కువ జరుగుతున్నాయని, బలహీన వర్గాల రిజర్వేషన్లకు భాజాపా ప్రధాన ఆటంకంగా నిలుస్తుందని బిజెపి రాజకీయ విధానం దళితులు బలహీన వర్గాలు మైనార్టీలకు వ్యతిరేకంగా ఉంటుందని ఈ వాస్తవాన్ని గ్రహించి బిజెపి మనువాద మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్ పిలుపునిచ్చారు.మంగళ వారం జనగామ జిల్లా కేంద్రంలో కెవిపిఎస్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల శేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఛత్తీస్ ఘడ్ బీహార్ ఢిల్లీ రాష్ట్రాల్లో దళితులపై గంటకు 15 దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు రాజ్యాంగ పొద్దంగా రూపొందించిన ఎన్నికల కమిషన్ ఈడి, సిబిఐ వంటి స్వతంత్ర సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాలపై కక్ష సాధింపులకు పాల్పడుతుందని ఇటీవల కాలంలో బీహార్ లో లక్షలాదిమంది దళితులు మైనార్టీల ఓటర్లను గల్లంతు చేస్తూ దేశ పౌరుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందన్నారు రాష్ట్రంలో కులగణన జరిగి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణంగా బలపరిస్తే కేవలం ఒక బీజేపీ మాత్రమే బీసీ బిల్లుకు వ్యతిరేకంగా నిలబడుతుందన్నారు ముస్లింల బుజాల పైన తుపాకి పెట్టి బీసీలను కాల్చాలని చూస్తున్న బీజేపీ మోసపూరిత విధానాలను బీసీలు ప్రతిఘటించాలన్నారు బీసీ ప్రధాని అని ప్రగల్బాలు పలికిన బిజెపి నేతలు తక్షణమే బీసీ బిల్లుకు మద్దతు తెలియజేయాలని లేకపోతే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూటి దేవదానం ఎండి హత్యా సుల్తానా గడ్డం యాదగిరి బొట్ల శ్రావణ్ కాకర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు,

# పదేళ్ల వారంటీతో న్యూ నిస్సాన్ మాగ్నైట్

**వరంగల్ మేజర్ న్యూస్ :**




నిస్సాన్ మోటార్ ఇండియా తన కొత్త నిస్సాన్ మాగ్నైట్‌కు 10 సంవత్సరాల పొడిగించిన వారంటీ ప్రణాళికను ప్రకటించింది. ఈ సందర్భంగా సంస్థ ఎండీ సౌరాబ్ వాట్సా మాట్లాడుతూ, ఇది విభాగంలోనే మొదటిసారిగా కస్టమర్ కేంద్రీకృత చొరవగా, నాణ్యత, విశ్వసనీయత మరియు బ్రాండ్‌పై సంస్థ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. గ్లోబల్ ఎన్‌సిఎపి నుంచి మొత్తం ప్రయాణీకుల భద్రతపై ప్రతిష్టాత్మక 5 స్టార్ రేటింగ్, వయోజన ఆక్యుపెంట్ సేఫ్టీ విభాగంలో ఖచ్చితమైన 5 స్టార్ రేటింగ్ సాధించిన ఈ మోడల్‌కు, ప్రస్తుతం 3 సంవత్సరాల ప్రామాణిక వారంటీ అందుబాటులో ఉంది. దీన్ని వినియోగదారులు సౌకర్యవంతమైన ప్రణాళికల ద్వారా 10 సంవత్సరాల వరకు విస్తరించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ విస్తరించిన వారంటీ ప్రణాళిక కస్టమర్లకు మరింత విశ్వాసం, మనశ్శాంతి అందించడమే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న నిస్సాన్ అధీకృత సేవా కేంద్రాలలో నగదు రహిత మరమ్మతుల సౌకర్యం కల్పిస్తుంది. క్లెయిమ్‌ల సంఖ్య, విలువపై ఎలాంటి పరిమితులు ఉండవు. నిజమైన నిస్సాన్ విడి భాగాల వినియోగంతో అధిక నాణ్యతా సేవకు హామీ ఇవ్వబడుతుందని, మరమ్మత్తు ఖర్చులపై గణనీయమైన పొదుపు సాధ్యమవుతుందని వివరించారు. విస్తరించిన వారంటీ ప్రణాళికను నిస్సాన్ ఫైనాన్స్ ద్వారా కొత్త వాహనం కొనుగోలుతోపాటు సులభంగా ఫైనాన్స్ చేసుకునే వీలుందని తెలిపారు. అదే సందర్భంలో, కొత్త నిస్సాన్ మాగ్నైట్ 'కురో' ప్రత్యేక ఎడిషన్‌ను కూడా ఆవిష్కరించారు.

# గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలి

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి.అగస్ట్12):-**

గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 14 వ రోజుకు చేరుకున్నాయి. సీపీఎం మండల కమిటీ సభ్యులు సంబరాజు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ జనగామ హుస్నాబాద్ మార్గంలో వడ్లకొండ గానుగుపహాడ్ వద్ద తాత్కాలిక రోడ్డు ఏ క్షణమైనా కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నది అని ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వీడాలి అని అన్నారు. చీటకోడూర్ వద్ద హై లెవెల్ వంతెన నిర్మించకుంటే జరగబోయే సంఘటన ల కు ప్రభుత్వం ఏ బాధ్యత వహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మునిగే ఉదయ్ నరసింగరావు,రావుల రఘు గౌడ్ , మునిగే మధు,వల్లేపు శేఖర్,తాటికొండ ప్రశాంత్, పాల్గొన్నారు



# అవినీతి కార్యదర్శికి అధికారుల అండదండ



**ఆత్మకూరు ఆగస్టు 12, మేజర్ న్యూస్ (సూర్య):**
ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతి కి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇచ్చిన చెక్కులను మాయం చేసిన అవినీతిపరుడైన కార్యదర్శి క్రాంతి పై చర్యలు తీసుకోకుండా సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా అంటూ గుడెప్పాడ్ గ్రామస్తులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జనగాం సాంబయ్య గౌడ్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు కాంతాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ నుంచి గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులను స్వాహా చేసిన పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు చేస్తే అధికారులు కార్యదర్శితో కుమ్మక్కై సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా..అని మండిపడ్డారు. జిల్లా పంచాయతీ అధికారి, మండల అధికారుల కు అవినీతిపరుడైన పంచాయితీ కార్యదర్శి క్రాంతి పై ఫిర్యాదు చేస్తే సస్పెండ్ చేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి నోటీసులు ఇస్తారా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అవినీతి కార్యదర్శి పై చర్యలు తీసుకొని స్వాహా చేసిన నిధులను గ్రామ పంచాయతీలో జమ చేయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి జాతీయ రహదారిపై ఆందోళనలు, రాస్తారోకోలు చేయడంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేస్తామని వారు హెచ్చరించారు. అధికారులు అవినీతి పరుడైన కార్యదర్శితో కుమ్మక్కై పంచాయతీ సిబ్బందిపై వేటు వేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అవినీతిపరులకు కొమ్ముకాస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతిపరులకు అధికారులు అండగా నిలుస్తూ కొమ్ముకాస్తున్నారని వారు విమర్శించారు ఈ సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ వీసం శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జనగాం సాంబయ్య, టీఆర్ఎస్ నాయకులు కాంతాల రవీందర్ రెడ్డి ,రేమిడి బుచ్చిరెడ్డి ,చిమ్మని బిక్షపతి ,రేమిడి కృష్ణారెడ్డి, బుర్ర రవీందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథస్మృతివనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి ఆగస్ట్ 12 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి పట్టణంలోని పాల్కురికి సోమనాథుని స్మృతివనంను సందర్శించారు. తెలుగు సాహిత్యంలో అపూర్వ కీర్తి సంపాదించిన విశ్వమహాకవి పాల్కురికి సోమనాథుని జ్ఞాపకార్థంగా నిర్మించిన ఈ స్మృతివనం ఆధ్యాత్మిక, సాంస్కృతికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశం. సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే స్మృతివనంలోని ఉద్యానవనం, సాహిత్య ప్రదర్శనశాల, విగ్రహాలు, స్మారక కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇంత పవిత్రమైన ప్రదేశంలో అసంగీకార చర్యలు జరుగుతుండటం విచారకరం. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని వెంటనే గుర్తించి, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారు మరియు సంబంధిత అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. అలాగే, స్మృతివనాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, పర్యాటకులు, భక్తులు సౌకర్యవంతంగా దర్శించుకునేలా శుభ్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. స్మృతివనం అందాన్ని కాపాడేందుకు క్రమం తప్పని పర్యవేక్షణ అవసరమని, స్థానిక ప్రజలూ ఈ పవిత్ర స్థల గౌరవాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ పంపిణీ

**పాలకుర్తి ఆగస్ట్ 12 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తి మండల కేంద్రంలో గల ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యామెల్ క్యూ సాఫ్ట్వేర్ కంపెనీ అధినేత మహేష్ గారి సౌజన్యంతో యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది, ఈ సంధర్భంగా క్యామెల్ క్యూ సాఫ్ట్వేర్ కంపెనీ సీఈఓ మహేష్ మాట్లాడుతూ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆహ్వానం మేరకు తన వంతుగా పేద విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశామని, తమ సాఫ్ట్వేర్ కంపెనీ సమాజసేవలో ముందుంటుందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు దుస్తులు అందించిన క్యామెల్ క్యూ కంపెనీ మరింత అభివృద్ధి చెంది అనేక కార్యక్రమాలు చేయాలని సీఈఓ మహేష్ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, జబర్దస్త్ కమెడియన్స్ అప్పారావు, రియాజ్, వీరబాబు, పాఠశాల ఉపాధ్యాయులు ఇమ్మడి అశోక్ తదితరులు, సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులు మరియు ట్రస్ట్ సభ్యులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పంచ కూట శివాలయాన్ని దర్శించుకున్న కుడా చైర్మన్

**ఆత్మకూరు ఆగస్టు 12, మేజర్ న్యూస్( సూర్య ):**



ఆత్మకూరు మండల కేంద్రం లోని పంచకూట శివాలయాన్ని సోమవారం వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ప్రజలకు ఎల్లవేళలా సుఖ సంతోషాలు కలిగించాలని దేవుని వేడుకున్నారు. కూడా చైర్మన్ వెంట ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ , ఆత్మకూరు మాజీ సర్పంచి సామేల్, మండల కాంగ్రెస్ నాయకులు చిమ్మని దేవరాజ్, ఆత్మకూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, అంజలి డీజే రమేష్ సుశీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గౌడ యువజన సంఘం మండల అధ్యక్షులుగాపెరుమాండ్ల శ్రీధర్

**నెల్లికుదురు ఆగస్టు12 మేజర్ న్యూస్ (సూర్య)**





గౌడ యువజన సంఘం మండల అధ్యక్షులుగాతనను ఎన్నుకున్నట్లు పెరుమాండ్ల శ్రీధర్ తెలిపారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందినఅడ్వకేట్ పెరుమాండ్ల శ్రీధర్ ను యువజన సంఘం జిల్లాఅధ్యక్షులు బండి దీపక్ ఆధ్వర్యంలోగౌడ యువజన సంఘం మండల అధ్యక్షులుగా,నైనాల గ్రామానికి చెందినపెరుమాండ్ల సాగర్ ను జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగాఎన్నుకొని మండలకమిటీని ఎన్నుకున్నారు. అంతరం నూతన మండల అధ్యక్షులు,జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపైనమ్మకంతో ఎన్నుకున్నందుకుజిల్లా సలహాదారులు చిర్రయాకాంతంగౌడ్, జిల్లానాయకులుపెరుమాండ్ల గుట్టయ్య,గొల్లపల్లి ప్రభాకర్, బత్తినిఅనిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల ముఖ్య నాయకులు,గౌడ సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మకు పసుపు కొమ్ములతో అలంకరణ

**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి. ఆగస్టు 12):-**
బాలాజీ నగర్ మూడవ వార్డు పరిధిలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పసుపు కొమ్ముల అలంకరణ రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. శ్రావణమాసం మంగళవారం స్త్రీలకు చాలా ముఖ్యమైనది. ఈ మాసంలో అమ్మవారిని పసుపు కొమ్ములతో అలంకరించడం అనేది శుభ్రత, ఆరోగ్యం, ఆనందం మరియు శ్రేయస్సును కోరుతూ చేసే ఆచారం ఇలా దర్శించుకోవడం ద్వారా భక్తులు తమ కష్టాలు తొలగిపోయి సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు పొందుతారని నమ్ముతారు. పసుపు కొమ్ములతో చేసిన తోరణాలను అమ్మవారి విగ్రహాన్ని చుట్టుకట్టి అలంకరించారు. ఆలయ అర్చకుడు మారుపాక శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పరిసర ప్రాంతాల నుండి భక్తులు హాజరై ప్రత్యేకమైన కుంకుమార్చనలు పూజలు చేశారు. ప్రశాంత వదనంలో అమ్మవారిని చూసి భక్తులు తన్మయత్వం చెందారు.



# ఉచిత మెగా వైద్య శిబిరం



**ఆత్మకూరు ఆగస్టు 12, మేజర్ న్యూస్ (సూర్య):** మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఏ. అప్పయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వానకాల సీజన్లో వచ్చే వ్యాధుల నివారణలో భాగంగా సర్వోదయ సంస్థ గ్రామీణ ప్రజల కోసం ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం సమన్వయంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వ శాఖల నుండి సహకారం అందిస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్వోదయ సంస్థ ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ ఓ అన్నారు. సర్వోదయ సంస్థకు పూర్తి సహకారాన్ని జిల్లా యంత్రాంగం ద్వారా అందిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈరోజు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్స్, డెంటిస్ట్ ఆఫ్తోమాలజిస్ట్ వైద్యులు రోగులను పరీక్ష చేశారు. అనంతరం రక్త పరీక్షలు, ఎక్స్ రే, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి డిఎంహెచ్ఓ చేతులమీదుగా ఉచితంగా మందులు మరియు కళ్లద్దాలు పంపిణీ చేయడం జరిగింది. సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు సర్వోదయ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న సర్వోదయ సంస్థ రానున్న రోజుల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు, ఈరోజు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో సుమారు 512 మంది వివిధ వైద్య సేవలు, మందులు, కండ్ల అద్దాలు తీసుకోవడం జరిగింది. హ్యాండ్ ఆఫ్ హెూప్ టీం లీడర్ జయరాజు మాట్లాడుతూ సర్వోదయ సంస్థ తో కలిసి గత 15 సంవత్సరాల నుండి పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సందర్భంగా సర్వోదయ సంస్థ ఇంత పెద్ద మొత్తంలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, మందులను మరియు వివిధ రకాల టెస్టులను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ అప్ హెూప్ సంస్థ డాక్టర్లు డా.జితేందర్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్, డా. భరత్, జనరల్ ఫిజీషియన్ డా.సమాఖ్య, జనరల్ ఫిజీషియన్,డా.మనోజ్ఞ, డెంటిస్ట్, డా. సంపత్, ఆప్తమాలోజిస్ట్, పారామెడికల్ టీం రెడ్డి,రోహిణి నర్సింగ్ కాలేజ్ సిబ్బంది ప్రణీత,పాల్ జిప్సన్, సర్వోదయ సంస్థ సిబ్బంది కవిరాజ్,రవీందర్, అక్తర్, వనిత, శ్రీలత మరియు నర్సింగ్ కాలేజ్ విద్యార్థులుపాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

## కేసముద్రం లయన్స్ క్లబ్ నూతన భవన ఆవిష్కరణ,కొత్త కమిటీ ప్రమాణ స్వీకారంలో లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్. సుధాకర్ రెడ్డి..



**కేసముద్రం, ఆగస్టు 12 :** ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని, సేవా కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు చురుకుగా పాల్గొనాలని, ప్రజల అవసరాలు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడం మన క్లబ్ అసలైన ధ్యేయమని లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.సుధాకర్ రెడ్డి అన్నారు.కేసముద్రంలో నూతనంగా నిర్మించిన లయన్స్ భవన్ ను ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి సోమవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం 21వ కమిటీ ఇన్స్టాలేషన్ వేడుకను సైతం నిర్వహించారు.ఈ సందర్భంగా కేసముద్రం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా రెండోసారి మామిడి అశోక్, కార్యదర్శిగా డాక్టర్ బానోతు మోహన్ నాయక్, కోశాధికారిగా రాపోలు శ్రీనివాస్ తో పాటు కమిటీ బాధ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సామాజిక సేవలో మరింత చురుకుదనం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.ఇక్కడి క్లబ్ సొంత భవనాన్ని నిర్మించుకోవడం సభ్యుల ఐక్యత, సేవా గుణానికి నిదర్శనమని అన్నారు. ఇక్కడ భవనాన్ని నిర్మించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.అనంతరం లయన్స్ భవన్ కోసం స్థల దాతలు, సహకారం అందించిన డాక్టర్ కటకం చంద్రశేఖర్, చిర్ర యాకాంతంగౌడ్, మామిడి అశోక్, మారం సమ్మిరెడ్డి,చిన్నాల కట్టయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.హరికిషన్ రెడ్డి, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. కె.రాజేందర్ రెడ్డి, జిఎంటి మెంబర్స్ శారద, రేవూరి రమణారెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ ప్రకాశం, డాక్టర్ పాలడుగు కిరణ్ కుమార్, జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి, రీజనల్ చైర్మన్ సుభాష్, అనుముల వెంకటేశ్వర్లు, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కే.చంద్రశేఖర్, ప్రోగ్రామ్ చైర్మన్ చిర్ర యాకాంతం గౌడ్, కో చైర్మన్ చందా గోపీ, కరివేదుల కృష్ణారెడ్డి, రావుల నవీన్ రెడ్డి, లక్కాకుల సత్య నారాయణ,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పాలకుర్తి ఆగస్ట్ 12 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు.మొత్తం 168 మంది లబ్ధిదారులకు రూ. 51,90,500/- విలువైన చెక్కులు అందజేయబడ్డాయి.ప్రధానంగా వైద్య చికిత్స, ప్రమాదాలు, అత్యవసర కుటుంబ అవసరాలు వంటి కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఈ సహాయం అందించబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,సీఎం సహాయనిధి పథకం ప్రజల జీవితాల్లో నూతన ఆశను నింపుతోందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.లబ్ధిదారులు తమకు అందిన ఆర్థిక సహాయంపై ఎమ్మెల్యేకి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, జల్గం కుమార్,యూత్ అధ్యక్షుడు హరీష్ మాజీ జడ్పీ కోప్షన్ మహ్మద్ మదార్,మాజీ సర్పంచ్ యాకాంతరావు,నాయకులు, యువజన నాయకులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**పెద్దవంగర, ఆగస్టు 12, (సూర్య న్యూస్)**



పేదలకు వైద్య ఖర్చులకోసం ఆర్థిక వేసులుబాటును కల్పించే గొప్ప అవకాశం సీఎం రిలీఫ్ ఫండ్ అని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 5,21,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, వేణు, రవి, వెంకన్న, ఉపేందర్,ఎరుకల సమ్మయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉంది



**దేవరుప్పుల ఆగస్టు 12 మేజర్ న్యూస్ (సూర్య):**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీ పూర్వపు చైర్మన్ తాళ్లపల్లి ఐలయ్య పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలకు చెందిన 55 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో టై, బెల్ట్, ఐడి కార్డులు తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని, నేడు ప్రతి పరీక్షల్లో వారు సత్తా చూపిస్తున్నారని గుర్తు చేశారు. దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత పౌరులుగా ఎదగాలని కోరారు. దాత తాళ్లపల్లి ఐలయ్య సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి చైతన్య సునీత శ్రావణి విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ లైబ్రేరియన్స్ డే...

**కేసముద్రం ఆగస్టు 12:**
కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ నందు నేషనల్ లైబ్రేరియన్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లైబ్రరీలోని పుస్తక పఠనం, వాటి యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్షిత ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, లైబ్రేరియన్ లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయండి...

**కేసముద్రం, ఆగస్టు 12:**
పీఆర్టీయు టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని పీఆర్టీయు టీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి నేతృత్వం లో మంగళవారం మండలంలోని జడ్పీహెచ్ఎస్,ఎంపీపీ ఎస్ కల్వల, కల్వల మోడల్ స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్,ఎంపీపీ ఎస్ తాళ్లపూస పల్లి, జడ్.పి.హెచ్.ఎస్ కేసముద్రం స్టేషన్, జడ్.పి.హెచ్.ఎస్,ఎంపీపీ ఎస్ పెనుగొండ నందు నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ... మన రాష్ట్ర నాయకత్వం, ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపుమేరకు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ సాధించడానికై సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాదు లోని ఇందిరా పార్కు వద్ద జరిగే పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయ లోకం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయు టీఎస్ ధ్యేయం అన్నారు. మండలంలో సంఘ సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో చేసి జిల్లాలో అగ్రగామిగా నిలవాలని అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న పెన్షన్ విద్రోహ దినానికి ఉపాధ్యాయ మిత్రులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అసోసియేట్ అధ్యక్షులు హరికృష్ణ, సీనియర్ సభ్యులు లక్ష్మణమూర్తి, జెల్ల రాజు, కె. రాజు, పిఆర్‌ఏఎస్ఈ టి వర్కింగ్ ప్రెసిడెంట్ కపిల్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నాణ్యతలేని కల్తీ విత్తనాలు,ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు...

### వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి... జిల్లా (ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో..



**కేసముద్రం ఆగస్టు 12 మేజర్ న్యూస్ (సూర్య):**
నాణ్యతలేని కల్తీ విత్తనాలు,ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని మహబూ బాబాద్ జిల్లా (ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. మంగళవారం జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో కేసముద్రం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.రైతులకు నాణ్యత లేని కల్తీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల కేంద్రంలోని ఓలం బస్వరాజం ఎరువుల షాపులో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల స్టాక్ వివరాల రిజిస్టర్ ను, ఆన్లైన్ ద్వారా కేటాయించిన స్టాక్ వివరాలు, ఎరువుల తేదీ తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు.ప్రస్తుత సీజన్ కు అనుగుణంగా రైతులకు ఎరువులు విత్తనాలు అందించాలని, కృత్రిమ కొరత సృష్టించకూడదని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత డీలర్లు ఆదేశించారు.ఆన్లైన్ ద్వారా మాత్రమే రైతుల వివరాలు సేకరించి ఎరువులను విత్తనాలను విక్రయించాలని, విక్రయించిన ఎరువులకు సంబంధించి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని ఆయన సూచించారు. షాపు ముందు ఎరువుల స్టాక్ వివరాల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.పీహెచ్సీని తనిఖీ చేసిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం వానకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు అందించాలని, పంచాయతీ కార్య దర్శులు,మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని,మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు సీజనల్ అనుగుణంగా అందించే వైద్య కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు.కేసముద్రం మున్సిపల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్, అంతర్గత పనులు పూర్తి చేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహాయం తీసుకుని ముందుకు సాగాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల తహసీల్దార్ జి. వివేక్,మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న,ఎస్ఐ మురళీధర్ రాజ్, ఎంపీఓ హరిప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వ్యవసాయ విస్తరణ అధికారి కె. రవివర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ యవనస్తుల దినోత్సవం

**ఆత్మకూరు ఆగస్టు 12, మేజర్ న్యూస్ (సూర్య):**
మంగళవారం ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు లో గల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో అంతర్జాతీయ యువత దినోత్సవం కార్యక్రమము నిర్వహించారు .ప్రపంచానికి యువతే వెన్నెముక.యువతే ప్రపంచ దేశాల భవిష్యత్తు.ప్రపంచ దేశాల అభివృద్ధి యువత చేతుల్లోనే ఉంది అని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత విద్యార్థులకు తెలియజేశారు. ఆగస్టు 12 అంతర్జాతీయ యువత దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ దామెర అనిత మాట్లాడుతూ ఒక దేశం అభివృద్ధి చెందింది అంటే దాని కోసం ఆ దేశ యువత కృషి ఎంతో ఉంది.మన భారత దేశంలో కూడా యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నందున మన దేశం కూడా అభివృద్ధి పథం లో నడుస్తుంది అన్నారు. మీరు కూడా దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని తద్వారా దేశ పురోభివృద్ధికి పాటు పడాలని విద్యార్థులకు సూచించారు. అలాగే లైబ్రేరియన్ సైన్స్ పితామహుడు అయిన శ్రీ ఎస్. ఆర్. రంగనాథన్ జయంతి ని గుర్తుచేసుకొని ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లైబ్రేరియన్ సైన్స్ ఉపాధ్యాయురాలు అయిన కె. కవితా రాణి ఎస్. ఆర్.రంగనాథన్ యొక్క జీవితానుభవాలను గూర్చి వివరించారు లైబ్రరీ ఒక విజ్ఞాన భాండాగారం,ఇక్కడ మనం ఎంతో ్ఞనం సంపాదించుకోవచ్చని విద్యార్థులకు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ చంద్రకళ, ఉపాధ్యాయునులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

